


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 164 | ఆదివారం 22 - 2 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 164 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 22 SUNDAY february 2026 | PAGES : 8 | Rs :2-00

## పౌరుషాల గడ్డ పల్నాడులో స్వచ్ఛాంధ్ర ఘోష




**పేదల ఆదాయం పెంపే ప్రభుత్వ ధ్యేయం -- మార్చి నాటికి అన్ని పంచాయతీల్లో వంద శాతం చెత్త సేకరణ**

రాయల్ జర్నలిజం (వినుకొండ), ఫిబ్రవరి 21:
పల్నాడు జిల్లా వినుకొండ లో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొని పేదల ఆదాయాన్ని పెంచి వారి జీవితాల్లో ఆనందాన్ని నింపడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి కుటుంబం అభివృద్ధి పథంలో నడవాలంటే పరిశుభ్రత, సంక్షేమం, సాంకేతికత అన్నీ సమానంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాధ్యమని, ప్రతి పౌరుడు ఈ మహోన్నత కార్యంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.పల్నాడులో అడుగుపెడితే వచ్చే ఉత్సాహం



ప్రత్యేకమని ముఖ్యమంత్రి అన్నారు. ఇటీవల కోతప్పకొండలో జరిగిన మహాశివరాత్రి ఉత్సవాలను ప్రస్తావిస్తూ, భక్తుల విశేష భాగస్వామ్యం పల్నాడు స్ఫూర్తికి నిదర్శనమన్నారు. స్వచ్ఛాంధ్ర అనేది కేవలం వీధులు ఊడ్చే కార్యక్రమం కాదని, అది మన జీవన విధానంలో అంతర్భాగం కావాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం తొంభై ఏడు శాతం పట్టణాలలో ఇంటింటికీ చెత్త సేకరణ జరుగుతోందని, వచ్చే మార్చి నెలాఖరుకు అన్ని గ్రామపంచాయతీల్లోనూ శాతం వంద సేకరణ సాధిస్తామని వెల్లడించారు. నాలుగు లక్షలకుపైగా కుటుంబాలు ఇంటివద్దే సేంద్రీయ ఎరువు తయారీ చేపట్టగా, నాలుగు లక్షలకుపైగా గృహాలలో పైకప్పు తోటలు ఏర్పాటు చేశారని వివరించారు. రాజమండ్రి, కర్నూలు, కడప, నెల్లూరులో వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు.ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించామని, చెత్తను శాస్త్రీయంగా నిర్వహించి సంపదగా మలుస్తున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు తడి వ్యర్థాల వల్ల వ్యాపిస్తాయని హెచ్చరించారు. పరిశుభ్రత విషయంలో జపాన్ దేశ ప్రజల క్రమశిక్షణను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

4వ పేజీలో

## కాంగ్రెస్ కార్యకర్తల నిరసన దిగ్భ్రాంతి కలిగించింది: నారా లోకేశ్

- ఏఐ సదస్సులో యూత్ కాంగ్రెస్ ఆందోళనపై మంత్రి లోకేశ్ ఆగ్రహం: దేశ ప్రతిష్ఠ దెబ్బతీసేలా వ్యవహరించారని తీవ్ర విమర్శ
- ప్రతిష్ఠాత్మక వేదికలను రాజకీయాలకు వాడుకోవడం సరికాదన్న లోకేశ్: ఆవిష్కరణలపై దృష్టిపెట్టి దేశాన్ని నిర్మించుకోవాలని పిలుపు

అమరావతి: ఢిల్లీలో నిన్న "ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026"లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సృష్టించిన గందరగోళంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం, విచారం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వేదికపై వారి ప్రవర్తన దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలిపారు. ఏఐ రంగంలో ఎదుగుతున్న భారత్ శక్తిని ప్రపంచానికి చాటేం దుకు ఉద్దేశించిన సదస్సులో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు.ఈ మేరకు లోకేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు. "ఏఐ సూపర్ పవర్‌గా భారత్ ఎదుగుతున్న తీరును



ప్రదర్శించేందుకు ఈ సదస్సు ఒక గొప్ప అవకాశం. అలాంటి ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ కార్యక్రమాన్ని రాజకీయ వేదికగా మార్చడం ద్వారా ప్రపంచం ముందు మనందరి ప్రతిష్ఠను తగ్గించారు. ఇది దిగ్భ్రాంతికరం, విచారకరం" అని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు.భారతదేశం ఇంతకంటే మెరుగైన గౌరవానికి అర్హమైనదని ఆయన అభిప్రాయపడ్డారు. "మనం ఇలాంటి చిల్లర రాజకీయాలను పక్కనపెట్టి, ఆవిష్కరణలు, నైపుణ్యం ద్వారా దేశ నిర్మాణానికి ప్రాధాన్యత ఇద్దాం" అని లోకేశ్ పిలుపునిచ్చారు. దేశ ప్రతిష్ఠకు సంబంధించిన విషయాల్లో రాజకీయాలు చేయడం తగదని ఆయన హితవు పలికారు.

## మన స్నేహాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటా: జగన్

అమరావతి: మాజీ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి వర్ధంతి నేడు. ఈ సందర్భ ంగా తన స్నేహితుడు గౌతమ్ రెడ్డిని వైసీపీ అధినేత జగన్ స్మరించుకున్నారు. ఎక్స్ వేదికగా భోవోద్వేగంతో కూడిన పోస్టును పెట్టారు. మన స్నేహాన్ని, జ్ఞాపకాలను ఎప్పటికీ గుర్తుం చుకుం టానని తెలిపారు. ఒక స్నేహితుడిగా, సోదరుడిగా ఎప్పటికీ గుర్తుండిపోతావని ట్వీట్ లో పేర్కొన్నారు.



గౌతమ్ రెడ్డితో జగన్ ఎంతో సన్నిహితంగా ఉండేవారనే విషయం తెలిసిందే. 2022 ఫిబ్రవరి 21న గౌతమ్ రెడ్డి మృతి చెందారు. గుండెపోటుకు గురైన ఆయన హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఐసీయూలో దాదాపు 90 నిమిషాల పాటు వైద్యులు అత్యవసర చికిత్సలు చేసినప్పటికీ ఆయన ప్రాణాలు దక్కలేదు.

## తిరుమలలో పోటెత్తిన భక్తులు..

**సర్వదర్శనానికి 20 గంటల సమయం**



తిరుమల: తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. కొండపై భక్తుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో సర్వదర్శనానికి ఏకంగా 18 నుంచి 20 గంటల సమయం పడుతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లు పూర్తిగా నిండిపోయి, క్యూలైన్లు బయట శిలాతోరణం వరకు విస్తరించాయి. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శని వారం ఉదయం వెల్లడించిన వివరాల ప్రకారం, శుక్రవారం ఒక్కరోజే 68,156 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిలో 28,295 మంది తలనీలాలు సమర్పిం చుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.46 కోట్లుగా నమోదైంది. గురువారంతో పోలిస్తే దర్శన సమయం 10-12 గంటల నుంచి ఒక్కసారిగా 20 గంటలకు చేరడం రద్దీ తీవ్రతకు అద్దం పడుతోంది. మరోవైపు, రానున్న వేసవి సెలవుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ అధికారులు ముందస్తు ఏర్పాట్లపై దృష్టి సారించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి, దర్శన సమయాన్ని తగ్గించే లక్ష్యంతో టీటీడీ అదనపు ఈవో ఆధ్వర్యంలో నిన్న ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. డేటా ఆధారిత వ్యూహ ంతో రద్దీని సమర్థవంతంగా నియంత్రించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## కార్లతో ర్యాలీతో నోటీసుల ఉల్లంఘన..

**అంబటి రాంబాబు, జక్కంపూడి రాజాలపై కేసు నమోదు**




అమరావతి,: మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబుపై మరో కేసు నమోదయింది. ఆయనతో పాటు రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, పలువురు వైసీపీ నేతలపై కూడా రాజమండ్రి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు ఇచ్చిన నోటీసులను ధిక్కరించి భారీ ర్యాలీ నిర్వహించడంతో వివిధ సెక్షన్ల కింద కేసు ఫైల్ చేశారు. ఈ కేసును రాజమండ్రి ప్రకాశ్ నగర్ సీఐ బాజీలాల్ విచారణ చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే... 18 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న అంబటి రాంబాబు రెండు రోజుల క్రితం బెయిల్ పై విడుదలైన సంగతి తెలిసిందే. ఈనెల 19న రాజమండ్రి నుంచి గుంటూరుకు బయలుదేరిన అంబటి రాంబాబుకు పోలీసులు సెక్షన్ 30 కింద నోటీసులు అందించారు. కార్లతో భారీ ఊరేగింపు నిర్వహించవద్దని, రోడ్ కమ్ రైల్వే బ్రిడ్జిపై అధిక వాహనాలతో వెళ్లకూడదని నోటీసులో పేర్కొన్నారు. అయినప్పటికీ అంబటి, జక్కంపూడి రాజా తమ అనుచరులతో కలిసి కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలో వారిపై కేసులు నమోదయ్యాయి.

## ప్రతి కుక్కకూ ఓ రోజు వస్తుంది

- ఎన్ని కేసులు పెట్టినా, చావనైనా చస్తాను
- ఎట్టిపరిస్థితుల్లో నేను తగ్గనే తగ్గను
- వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు



అమరావతి,: వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ప్రతి కుక్కకూ ఒక రోజొస్తుంది. ఈ రాంబాబు అనే కుక్కకు కూడా ఓ రోజు వస్తుంది. అప్పుడు తగ్గనే తగ్గను' అని ఆయన ప్రభుత్వాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో అరెస్టయి రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న ఆయన, బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే. అనంతరం నిన్న గుంటూరులోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మీడియా సమావేశానికి ముందు, ఆయన తాడేపల్లిలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిశారు. తనపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, అక్రమ కేసులు బనాయించారని జగన్‌కు వివరించారు. దీనిపై స్పందించిన జగన్, పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని, న్యాయపోరాటం చేద్దామని భరోసా ఇచ్చారు. మీడియాతో మాట్లాడుతూ, తాను ఆవేశంలో అన్న మాటలపై రియలైజ్ అయ్యానని తెలిపారు. జైలు జీవితాన్ని ఎంజాయ్ చేశానంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. తన పోరాటం మాత్రం ఆగదని స్పష్టం చేశారు. 'ఎన్ని కేసులు పెట్టుకున్నా తగ్గను. చావనైనా చస్తాను గానీ, తగ్గే ప్రసక్తే లేదు' అని పేర్కొన్నారు.

## పరీక్షలు ఉన్నాయని ఆందోళన వద్దు: ఇంటర్ విద్యార్థులకు కవిత సూచన

హైదరాబాద్:తెలంగాణలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఈ నెల 25వ తేదీ నుంచి జరగనున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విద్యార్థులకు సూచనలు చేశారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా, పూర్తి ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆమె ఆకాంక్షించారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికి ఆమె శుభాకాంక్షలు తెలిపారు.పరీక్షల్లో ఆందోళనకు గురికాకుండా ఎంత వస్తే అంత రాయాలని సూచించారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## ఎన్నికల ఫలితాలు పనితీరుకు గీటురాయి కాదు !

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రయోజనాత్మక నిర్ణయాలు ఇంకా తీసుకోలేదు. అయితే వరుస ఎన్నికల్లో గెలవడం వల్ల అధిష్టానం వద్ద మార్కులు కొట్టేశారు. మంత్రులంతా కలసి కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్‌ను కలిసి శహభాష్ అనిపించుకున్నారు. ఇలాగే పనిచేయండని కాంగ్రెస్ అగ్రనేతలు దీవించి పంపారు. ఇది మాత్రమే కాంగ్రెస్ విజయం కాదు. ఢిల్లీలో కూర్చున్న నేతలకు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన లేదు. సిఎం రేవంత్ కూడా క్షేత్రస్థాయి సమస్యలపై ఇంకా దృష్టి సారించలేదు. ప్రధానంగా తాగు,సాగునీటి సమస్యలు, రైతుల నుంచి ధాన్యం సేకరణ, గిట్టుబాటు ధరలు అందించడం, నిరుద్యోగ సమస్యలు తీర్చడం వంటివన్నీ ప్రధానంగా వెన్నాడుతున్నాయి. క్షేత్రస్థాయిలో తెలంగాణలో అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. కెసిఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఉన్న సమస్యలే ఇంకా ఉన్నాయి. అవేవీ పరిష్కారం కాలేదు. రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించిన తరుణంలో మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. అంతకు ముందు పంచాయితీ, ఇంకా అంతకుముందు రెండు ఉప ఎన్నికలు జరిగాయి. వీటన్నింటిలో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇవన్నీ కూడా కాంగ్రెస్ పాలనకు గీటురాయి కాబోవు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రభుత్వంపై కొంత కాలంగా విరుచుకుపడుతోంది. రేవంత్‌రెడ్డి సర్కార్ పనైపోయినట్టేనని ప్రచారం చేస్తోంది. ఆ పార్టీ నాయకులు అది నిజమని కూడా నమ్ముతున్నారు. ఈ ప్రచారానికి తోడు ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటినందున ఇటీవలి వరుస ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే బిఆర్‌ఎస్ అంచనాకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించింది. కేటీఆర్,హరీష్ రావులుకు ఈ ఫలితాలు ఓ రకంగా హెచ్చరిక లాంటివి. ఎందుకంటే గత పాలనలో తాము చేసిన పాపాలను పక్కన పెట్టి అదేపనిగా విమర్శలు చేస్తూ పోతే ప్రజలు ఆదరిస్తారని అనుకుంటున్నారు. ప్రజలు అన్ని విషయాలు తెలుసుకుంటున్నారు. ఏవరేమిటో గ్రహిస్తున్నారు. అయితే సిఎం రేవంత్ అందరినీ కలుపుకుని వరుస విజయాలను సాధిస్తున్నారు. కాంగ్రెస్ అంటేనే అసమ్మతి గుర్తుకు వస్తుంది. ఆ పార్టీలో ఎవరికి వారే ముఖ్యమంత్రి స్థాయి నాయకులమని భావిస్తారు. ఏక నాయకత్వాన్ని అంగీకరించరు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇప్పటికీ తమ నేతగా అంగీకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఆయన జూనియర్ అని పలువురు వ్యాఖ్యానిస్తూనే ఉన్నారు. కాంగ్రెస్‌లో సీనియర్లం అని భావిస్తున్న వాళ్లు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ అంగీకరించడం లేదు. లాటరీ తగిలినట్టు రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి పదవి దక్కిందని బిఆర్‌ఎస్ చేస్తున్న ముఖ్యంగా కెటిఆర్ చేస్తున్న ఆరోపణఅలను వీరు కూడా భావిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఎవ్వరినీ నొప్పించకుండా వెళుతోంది. అందుకే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంది. అయితే, రేవంత్‌రెడ్డి మాత్రం వ్యూహాత్మకంగా పార్టీలో, ప్రభుత్వంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటూ, అగ్ర నాయకకతంవ ముందు మార్కులు కొట్టేస్తున్నారు. సందర్భం వచ్చినప్పుడు తనకున్న పట్టు ఏమిటో నిరూపించుకుంటున్నారు. మునిసిపల్ ఎన్నికల్లో మంత్రులందరికీ జిల్లాల వారీగా బాధ్యతలు అప్పగించి సమన్వయం చేసుకొని సత్ఫలితాలను సాధించారు. దాదాపు అన్ని జిల్లాల్లోనూ మంచి ఫలితాలను సాధించేలా రేవంత్‌రెడ్డి వ్యూహ రచన చేశారు. తనకంటే ఎంతో మంది సీనియర్లున్న కాంగ్రెస్‌ను ఏక తాటిపై నడిపించడంలోనూ రేవంత్‌రెడ్డి కృతకృత్యులయ్యారు. కాంగ్రెస్ సీనియర్లు కూడా తన నాయకత్వాన్ని అంగీకరించక తప్పని పరిస్థితిని కల్పిస్తూ వస్తున్నారు. రాజకీయాల్లో పార్టీలకైనా, నాయకులకైనా ఎన్నికల ఫలితాలే గీటురాయి. మొన్న పంచాయతీ ఎన్నికలు, నిన్న మునిసిపల్ ఎన్నికల్లో 60 శాతంపైగా స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా తన నాయకత్వ విషయంలో ఎదురవుతున్న ఆటంకాలను ఆయన అధిగమిస్తూ వచ్చారు. ఈ ఫలితాలతో పాటు తెలంగాణలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు ముఖ్యమంత్రిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నట్టుగా ఉంది. తాజాగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం కూడా రేవంత్ భుజం తట్టి ప్రోత్సహించింది. శహభాష్ అంటూ పొగిడింది. ఇలాగే నడవండి అంటూ అందరినీ కలిపి సూచించింది. అయితే ఇవొక్కటే రేపటి గెలుపునకు బాటలు వేయవు. గుణాతమక మార్పులు రావాలి. చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించడం లేదు. మంత్రులు వసూల్ రాజాలుగా మారారని పుంఖానుపుంఖానుగా ఆరోపణలు వస్తున్నాయి. పర్సంటేజీలకు అలవాటు పడ్డారని అంటున్నారు. ప్రభుత్వంలో సమన్వయం, జవాబుదారీతనం పెంపొందించాలి. అదే సమయంలో ప్రభుత్వంలో వివిధ స్థాయిల్లో అవినీతి పెచ్చరిల్లుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని తగ్గించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. ఈ అంశంపై కూడా ముఖ్యమంత్రి దృష్టి సారించాలి. ఉద్యోగుల్లో లంచావతారాలు పెరిగాయి. విద్యుత్ శాఖలో ఏకబిగిన ఓ 9మందిని సస్పెండ్ చేశారు. రోజుకోచోట్ ఎక్కడో ఒక ఉద్యోగి లంచం తీసుకుంటూ పట్టుబడుతున్నాడు. ఈ సమస్య పోవాలి. గంజాయి బ్యాచ్‌లను నిరోధించాలి. అయితే ఇల్లు అలకగానే పండుగ కాదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినంత మాత్రాన సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని భావించడానికి లేదు. ఈ ఫలితాలు ప్రభుత్వంలో, పార్టీలో రేవంత్‌రెడ్డి స్థానం మరింత పటిష్ఠమవడానికి మాత్రమే ఉపయోగపడతాయి. సార్వత్రిక ఎన్నికలకు ఇంకో మూడేళ్ల వ్యవధి ఉంది. 2029లో జమిలి ఎన్నికలు వస్తాయని చెబుతున్నారు. అది నిజమైతే బీఆర్‌ఎస్‌కు మైనస్ అవుతుంది. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోగలగాలి. అందుకు కార్యాచరణ అవసరం.

# 45 కిలోల యూరియా బస్తా ధర రూ.266.50 మాత్రమే



రాయల్ జర్నలిజం (బాపట్ల),ఫిబ్రవరి 21 : బాపట్ల జిల్లాలో రబీ సీజన కు సంబంధించి 7423 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందుబాటు లో ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రబీ సీజను కు సంబంధించి 7423 మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. రబీ సీజన్ కు సంబంధించి నేటి నుండి రాబోయే 21 రోజులకుగాను 7423 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉదన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో 1371 మెట్రిక్ టన్నులు, రైతు సేవ కేంద్రాలలో 622 మెట్రిక్ టన్నులు, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలలో 162 మెట్రిక్ టన్నులు ప్రైవేట్ రిటైల్ వ్యాపారుల దగ్గర 2289 మెట్రిక్ టన్నులు మార్క్ ఫెడ్ గోదాములలో 2734 మెట్రిక్ టన్నులు టోకు వ్యాపారుల దగ్గర 216 మెట్రిక్ టన్నులు కంపెనీ గోదాములలో 29 మెట్రిక్ టన్నుల యూరియా, ఎరువులు రైతాంగానికి అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, 45 కిలోల యూరియా బస్తా ధర రూ.266.50.యూరియా ను ధరకు మించి విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకొనబడుతుందని కలెక్టర్ అప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వం తెలుగుకి గుర్తింపునివ్వాలి



రాయల్ జర్నలిజం (చీరాల), ఫిబ్రవరి 21:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మాతృ భాష అయిన తెలుగుకి గుర్తింపునివ్వాలని చీరాల ఎన్ఆర్ అండ్ పీం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 26వ అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవం సందర్భంగా శనివారం చీరాల పురపాలక సంఘం నందలి తెలుగు తల్లి విగ్రహానికి పూలదండ వేశారు. తూర్పు పాకిస్తాన్ లో 1952 ఫిబ్రవరి 21న జరిగిన బెంగాలీ భాష పరిరక్షణ ఉద్యమంలో పోలీసు కాల్పులలో అమరవీరులైన డాకా విశ్వ విద్యాలయానికి చెందిన 5గురు విద్యార్థుల ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించి, ప్రభుత్వం మాతృ భాష తెలుగుకి గుర్తింపు నివ్వాలని, ఉత్తర ప్రత్యుత్తరాలు అన్ని తెలుగులో జరగాలని కోరారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ, సెక్రటరీ చారగుళ్ళ గురుప్రసాద్, గొడవర్తి సుధాకరరావు, అమరా వీరాంజనేయులు, నారాయణమూర్తి, తుకారాం, రవి, రామబ్రహ్మం, మధుసూదనరావు, రామారావు, నరసింహారావు, బుల్లిబాబు, శ్రీనివాసరావు, వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే ప్రజా ఆరోగ్యం: ఇంఛార్జి కలెక్టర్ భావన




రాయల్ జర్నలిజం (చీరాల), ఫిబ్రవరి 21:
పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ భావన వశిష్ట తెలిపారు. చీరాల పట్టణంలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ నుంచి ప్రభుత్వ మున్సిపల్ ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. వ్యర్థ రహిత పాలన అంశంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. వీధులలో వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులు ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. మార్గమధ్యంలో టిఫిన్ సెంటర్ లు, హోటళ్ల వద్ద పరిశుభ్రతపై నిర్వాహకులకు ఆర్డీవో టి.చంద్రశేఖర్ అవగాహన కల్పించారు. అనంతరం సమైక్యతను చాటుతూ పాఠశాలలో మానవహారం నిర్వహించారు. నా ఇంటిని, పరిసరాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుతానంటూ అందరి చేత ఇంచార్జి కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈనెల 26వ తేదీన రేపల్లెలో నిర్వహిస్తున్న జాబ్ మేళాకు సంబంధించిన గోడపత్రాలను జిల్లా ఇంఛార్జి కలెక్టర్ భావన వశిష్ట విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి కలెక్టర్ భావన వశిష్ట మాట్లాడుతూ మీ ఇల్లు శుభ్రంగా ఉంచుకున్నట్లుగానే వీధులను శుభ్రంగా ఉంచాలని చెప్పారు. మీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. అభివృద్ధి చెందే దేశాల సరసన భారత్ నిలిచిందన్నారు. అభివృద్ధి లక్ష్యంగా స్వచ్ఛత, పరిశుభ్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యతనిస్తున్నాయన్నారు. పరిశుభ్రతపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఇంటి వద్దనే తడి, పొడి చెత్తలు వేరు చేయాలని ఆమె సూచించారు. ముఖ్యంగా రేపటి పౌరులుగా ఎదిగే నేటి విద్యార్థులు పరిశుభ్రతపై పూర్తిస్థాయిలో అవగాహన పొందాలన్నారు. చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ వ్యర్థ రహిత పాలనకు ప్రజలంతా సహకరించాలని చెప్పారు. సింగిల్ యూస్ నిషేధం పక్కాగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఎక్కడైనా వినియోగిస్తే జరిమానాలు విధించాలన్నారు. బయట మార్కెట్లో ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టాలన్నారు. పారిశుద్ధ్యంపై అందరూ కలిసి పని చేయాలన్నారు. మన ఇంటిని మాదిరిగా మన వీధులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు పారిశుద్ధ్య కార్యక్రమాలలో భాగస్వాములు కావాలన్నారు. పరిశుభ్రత కార్యక్రమాలపై చిన్నారుల్లో చైతన్యం తీసుకురావాలని అధికారులకు సూచించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధాన్ని కచ్చితంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చీరాల మున్సిపాలిటీ కమిషనర్ కే డానియల్ జోసెఫ్ తెలిపారు. వాణిజ్య సంస్థలు, హోటళ్లలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలన్నారు. లేకుంటే జరిమానా విధిస్తామన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇందు కొరకే ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పి. సుబ్బయ్య, సిపిఓ షాలేము రాజు, నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ మాధవి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక యువతకు ఉపాధి



రాయల్ జర్నలిజం (తాటిచర్ల) ఫిబ్రవరి 21
శ్రీరామ మొక్కజొన్న సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్ ఫ్యాక్టరీ ప్రారంభోస్తవం లో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుములమార్కాపురం జిల్లా కొమరోలు మండలం తాటిచర్ల తాటిచర్ల పంచాయతీ నందు ప్రాంతీయ వ్యవసాయాభివృద్ధికి మరో ముందడుగుగా శ్రీరామ మొక్కజొన్న సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్ ఫ్యాక్టరీ ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలోముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి (కనిగిరి ఎమ్మెల్యే)గూడూరి ఎరిక్షన్ బాబు (ఎర్రగుండపాలెం ఇంచార్జ్) ఏలూరు సాంబశివరావు (పర్చూరు ఎమ్మెల్యే)కందుల నారాయణ రెడ్డి (మార్కాపురం ఎమ్మెల్యే)తో కలిసి ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఫ్యాక్టరీని ప్రారంభించారుఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఈ సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా రైతులకు నాణ్యమైన మొక్కజొన్న విత్తనాలు అందుబాటులోకి రావడంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. వ్యవసాయ రంగానికి సాంకేతిక ఆధునికతను అందించడం ద్వారా ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.“రైతు బలపడితేనే రాష్ట్రం బలపడుతుంది” అని తెలిపారు అనంతరం శ్రీరామ మొక్కజొన్న సీడ్స్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీను పరిశీలించి వాటి పనితీరు అడిగి తెలుసుకోవడం జరిగింది. చివరగా శ్రీరామ కంపెనీ వారు శాలువ పూల మాలతో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో కంబం గిద్దలూరు మండలం మార్కెట్ యార్డ్ చైర్మన్ లు పూనురి భూపాల్ రెడ్డి, బైలడుగు బాలయ్య , నియోజక వర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ప్రారంభోత్సవం లో భారీగా పాల్గొన్నారు

# అమ్మ భాషలను పరిరక్షించుకుందాం



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 21: మాతృభాషల పరిరక్షణతోటే జాతుల మనుగడ సాధ్యం అవుతుంది అని బాపట్ల ఉపఖజనా అధికారి పరిశుద్ధ రావు అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా శనివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం వద్ద గల తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాషా వైవిధ్యం వల్లే ప్రపంచం పురోగమిస్తుంది. భాషా నియంతృత్వాన్ని ప్రతిఘటించాలి. మన దేశంలో 19 వేల భాషలు ఉన్నాయి. వీటిలో చాల వరకు అంతరించిపోయే దశలో ఉన్నాయి. తెలుగు భాషకు కూడ ఆ దుస్థితి పట్టక ముందే, తెలుగు వాళ్ళంతా మేల్కొ నాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంగర శ్రీనివాస్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛంధ్ర



రాయల్ జర్నలిజం (జరుగుమల్లి) ఫిబ్రవరి 21: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్వామి పేర్కొన్నారు. శనివారం జరుగుమల్లిలో జరిగిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి స్వామి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ,ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుచున్నదని, ఫిబ్రవరి నెల థీమ్ అని, ప్రజల ఆరోగ్యంగా ఉండాలంటే వ్యక్తిగత మరియు గ్రామం పరిశుభ్రత పైనే ఆధారపడి ఉందని తెలియజేశారు. స్వచ్ఛ రథం ప్రారంభించి ప్రజలకి అవగాహన కలిగేలా ఇంటింటికి తిరిగి పొడి చెత్తను ఈ వాహనానికి ఇచ్చి నిత్య అవసర సరుకులు తీసుకోవచ్చని తెలిపారు . ఈ ఒక్క రోజే కాకుండా ప్రతి రోజు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వంతోపాటు ప్రజల భాగస్వామ్యం కచ్చితంగా ఉండాలని ఆయన అన్నారు.ప్రజల ఆరోగ్యం, సంక్షేమం, అభివృద్ధికి కోసం కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని మంత్రి చెప్పారు.అన్నదాత సుఖీభవ పథకం కింద సంవత్సరానికి 20 వేల చొప్పున నగదు రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు చెప్పారు. తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లుల ఖాతాలలో నగదు జమచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకి ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. యువ శక్తి పథకం కింద 16 వేల ఉపాధ్యాయుల ఉద్యోగాలు ,6 వేల కానిస్టేబుల్ ఉద్యోగాలు తోపాటు పారిశ్రామిక పెట్టుబడులు తేవడం ద్వారా 16 లక్షల మందికి ఉంద్యోగాలకి అవకాశాలు కల్పించామన్నారు. గ్రామీణ రోడ్ల నిర్మాణం కొరకు ఈ 20 నెలల్లో పంచాయతీరాజ్ శాఖ ద్వారా సుమారు 56 కోట్ల రూపాయలు రోడ్లు , ఆర్ ఆబి శాఖ ద్వారా సుమారు 30 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. సంగమేశ్వరం ప్రాజెక్టుకి 167 కోట్లు పరిపాలన అనుమతులు ఇస్తూ,25 కోట్ల రూపాయలు బడ్జెట్లో నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఇది మంచి శుభపరిణామన్నారు. వెలుగొండ తూర్పు కాలువ నుంచి పాలేరు నుంచి 0.6 టి.ఎం.సి ల నీటిని కేటాయించడం జరిగిందని మంత్రి చెప్పారు .జిల్లా పంచాయతీ అధికారి ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, పరిశుభ్రత విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్నటువంటి నిర్ణయాలకు అనుగుణంగా ప్రజలందరూ పారిశుధ్యం విషయంలో పంచాయతీ సిబ్బందికి సహకరించాలని తెలియజేశారు . గ్రామ పంచాయతీ పరిధిలో పరిశుభ్రత, ప్రజారోగ్యం మరియు ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.ఈ సందర్భంగా ప్రజలకు ౻వతీశీ ఝుర్వ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. చెత్త ఉన్న ప్రాంతాలలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు మరియు ర్యాలీ నిర్వహించడం జరిగినది. అనంతరం పంచాయతీ కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటారు. తడి, పొడి, ప్రమాదకర చెత్తను తప్పనిసరిగా వేరు చేసి సేకరించారు. ఈ సందర్భంగా హరిత రాయబారులకు వారు చేస్తున్న సేవలకు వారిని గుర్తించి సన్మానించడం జరిగినదిఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీమతి లక్ష్మీ ప్రసన్న, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి.చిరంజీవి,డి.ఎల్.పి.ఓ ఆర్. పద్మ , మండల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శిన. జరుగుమల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆయన సందర్శించారు. త్వరలో జరగబోవు 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని చెప్పారు. ఉత్తీర్ణతతోపాటు మంచి ర్యాంకులు వచ్చేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను మంత్రి ఆదేశించారు. ప్రభుత్వం విద్యార్థులకి మంచి భవిష్యత్ కి పునాదులు వెయ్యటానికి విద్యా వ్యవస్థ లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చినట్లు ఆయన చెప్పారు.



# సర్కార్ పోరంబోకు భూమిపై ఉక్కుపాదం

## బాపట్ల మండలంలో ఆక్రమణల తొలగింపు – ఓహెచ్.ఎస్.ఆర్ నిర్మాణానికి చర్యలు




రాయల్ జర్నలిజం (బాపట్ల) ఫిబ్రవరి 21: బాపట్ల మండలం, మరుప్రోలువారిపాలెం గ్రామంలో విలువైన ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. కొంతకాలంగా వివాదాస్పదంగా మారిన ఈ భూమి వ్యవహారానికి అధికారుల చర్యలతో తెరపడింది. గ్రామ పరిధిలోని సర్వే నెం. 234/5లో ఉన్న 0.12 సెంట్ల భూమి ప్రభుత్వ రికార్డుల ప్రకారం "సర్కార్ పోరంబోకు (డొంక)"గా నమోదై ఉంది. ఈ భూమిపై కొందరు కోర్టును ఆశ్రయించగా, గౌరవ హైకోర్టు చట్టబద్ధమైన విధానాన్ని అనుసరించి చర్యలు తీసుకోవాలని సూచించింది.దీంతో తహశీల్దార్ ఉ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ శ్రీమతి ఎస్.కె. షలీమా ఆధ్వర్యంలో సమగ్ర విచారణ నిర్వహించారు. ఆక్రమణదారులు సమర్పించిన డి-ఫామ్ పట్టాలు, లీజు ఒప్పందాలు చెల్లుబాటు కావని, ప్రభుత్వ రికార్డుల్లో ఎక్కడా పట్టా మంజూరు కాలేదని నిర్ధారించారు.ఏపి ల్యాండ్ ఎంక్రోచ్మెంట్ ఏక్ట్ 1905 ప్రకారం సెక్షన్ 6, 7 కింద నోటీసులు జారీ చేసినప్పటికీ తగిన ఆధారాలు సమర్పించకపోవడంతో ఆక్రమణలను తొలగించి భూమిని అధికారికంగా స్వాధీనం చేసుకున్నారు. రెవెన్యూ సిబ్బంది సమక్షంలో ఈ ప్రక్రియ పూర్తి చేశారు.స్వాధీనం చేసిన స్థలంలో గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్ (ఓహెచ్ ఎస్ ఆర్) నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. నిర్మాణ అనుమతుల కోసం జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు.ప్రభుత్వ భూములపై ఎలాంటి ఆక్రమణలను సహించబోమని తహశీల్దార్ హెచ్చరించారు. స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తిరిగి ఆక్రమణలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ శాఖ కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తోందని అధికారులు తెలిపారు.

# పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉండగలరు: ఇంఛార్జి కలెక్టర్ భావన వశిష్ట




రాయల్ జర్నలిజం బాపట్ల ఫిబ్రవరి 21:
పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ భావన వశిష్ట తెలిపారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చీరాల పట్టణంలో శనివారం జరిగింది. రైల్వే స్టేషన్ నుంచి ప్రభుత్వ మున్సిపల్ ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. వ్యర్థ రహిత పాలన అంశంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. వీధులలో వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులు ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. మార్గమధ్యంలో టిఫిన్ సెంటర్ లు, హోటళ్ల వద్ద పరిశుభ్రతపై నిర్వాహకులకు ఆర్డీవో టి.చంద్రశేఖర్ అవగాహన కల్పించారు. అనంతరం సమైక్యతను చాటుతూ పాఠశాలలో మానవహారం నిర్వహించారు. నా ఇంటిని, పరిసరాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుతానంటూ అందరి చేత ఇంచార్జి కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈనెల 26వ తేదీన రేపల్లెలో నిర్వహిస్తున్న జాబ్ మేళాకు సంబంధించిన గోడపత్రాలను జిల్లా ఇంఛార్జి కలెక్టర్ భావన వశిష్ట విడుదల చేశారు. మీ ఇల్లు శుభ్రంగా ఉంచుకున్నట్లుగానే వీధులను శుభ్రంగా ఉంచాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ భావన వశిష్ట చెప్పారు. మీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. అభివృద్ధి చెందే దేశాల సరసన భారత్ నిలిచిందన్నారు. అభివృద్ధి లక్ష్యంగా స్వచ్ఛత, పరిశుభ్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యతనిస్తున్నాయన్నారు. పరిశుభ్రతపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఇంటి వద్దనే తడి, పొడి చెత్తలు వేరు చేయాలని ఆమె సూచించారు. ముఖ్యంగా రేపటి పౌరులుగా ఎదిగే నేటి విద్యార్థులు పరిశుభ్రతపై పూర్తిస్థాయిలో అవగాహన పొందాలన్నారు. వ్యర్థ రహిత పాలనకు ప్రజలంతా సహకరించాలని చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ చెప్పారు. సింగిల్ యూస్ నిషేధం పక్కాగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఎక్కడైనా వినియోగిస్తే జరిమానాలు విధించాలన్నారు. బయట మార్కెట్లో ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టాలన్నారు. పారిశుద్ధ్యంపై అందరూ కలిసి పని చేయాలన్నారు. మన ఇంటిని మాదిరిగా మన వీధులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు పారిశుద్ధ్య కార్యక్రమాలలో భాగస్వాములు కావాలన్నారు. పరిశుభ్రత కార్యక్రమాలపై చిన్నారుల్లో చైతన్యం తీసుకురావాలని అధికారులకు సూచించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధాన్ని కచ్చితంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చీరాల మున్సిపాలిటీ కమిషనర్ కే డానియల్ జోసెఫ్ తెలిపారు. వాణిజ్య సంస్థలు, హోటళ్లలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలన్నారు. లేకుంటే జరిమానా విధిస్తామన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇందు కొరకే ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పి సుబ్బయ్య, సిపిఓ షాలేము రాజు, నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ మాధవి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# చెమ్మగిల్లిన మంత్రి కళ్ళు



రాయల్ జర్నలిజం (ఒంగోలు) ఫిబ్రవరి 21 :అనారోగ్య కారణాల వల్ల ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి స్వామి తెలిపారు. శనివారం తూర్పు నాయుడుపాలెంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద ప్రజలు ఆరోగ్య సమస్యల వల్ల ఆర్థికంగా చితికిపోకూడదని, ప్రభుత్వం వారికి ఆర్థికంగా అండగా నిలుస్తుందన్నారు. ఈ రోజు కొండేపి నియోజకవర్గంలో 58 మందికి 31 లక్షల 53 వేల 987 రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఇచ్చామని,ఇప్పటి వరకు మొత్తం 1524 మందికి 12 కోట్ల 2 లక్షల 56 వేల రూపాయలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో కొండేపి నియోజకవర్గానికి సహకారం అందించిన ముఖ్యమంత్రి గారికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు.వైద్యానికి ఖర్చు పెట్టి కుటుంబాలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షల తో వైద్య బీమా సదుపాయాన్ని తీసుకొస్తున్నట్లు ఆయన చెప్పారు. బిల్ గేట్స్ సహకారం తో సంజీవిని పథకాన్ని ప్రారంభించబోతున్నామని అన్నారు. ఈ ప్రాజెక్టులో ప్రజలందరి ఆరోగ్య రికార్డ్స్ ఆన్లైన్ చేస్తామన్నారు. దీని ద్వారా వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడుగుర్తించి వైద్యం చేసి ప్రాణాలు కాపాడే విధంగా ఈ సంజీవిని పథకం ఉపయోగపడుతుందన్నారు.ఇప్పటికే కుప్పంలో 60 వేల మందికి ఈ పథకం అమలు చేసినట్లు మంత్రి తెలిపారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకాన్ని అమలుచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం ఆనందంగా ఉంటుందన్నారు.చెమ్మగిల్లిన మంత్రి కళ్ళు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ సమయంలో కొండేపి కి చెందిన బాసకరుని శేషమ్మ కన్నీరుమున్నీరు అయ్యారు. తన భర్త బాసకరుని సుబ్బారావు 5 నెలల క్రితం ఆసుపత్రిలో వైద్యం పొందుతూ మరణించడం జరిగిందనీ అప్పటి నుండి తన కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతుందని ఇప్పుడు మీ సహకారం తో ముఖ్యమంత్రి సహాయనిధి రావటం కుటుంబానికి కొంత ఉపశమనం కలిగిస్తుందని ఆమె చెప్పటంతో మంత్రి కళ్ళు చెమ్మగిల్లాయి. ఈ సంఘటన ప్రత్యక్షంగా చూసిన అక్కడున్న ప్రజలు ఇంత మంచి మంత్రి తమ నియోజకవర్గానికి ఉండటం తమ అదృష్టమని చెప్పారు.

# దేశానికే ఏ పీ రోల్ మోడల్



అద్దంకి-పేదలకు నాణ్యమైన వైద్యం, విద్యను అందించడంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకిలో మంత్రి గొట్టిపాటి శనివారం పర్యటించారు. పుట్టావారి పాలెంలోని అతిథి గృహంలో 85 మంది లబ్ధిదారులకు మంత్రి గొట్టిపాటి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను, పేదలకు కార్పొరేట్ వైద్యాన్నిఅందిస్తున్నామని తెలిపారు. అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బలహీన వర్గాల వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తుందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఆస్పత్రుల ఖర్చుతో ఆర్థిక ఇబ్బందులు ఎదురు కాకూడదనే, ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. ఇటువంటి ఎన్నో కార్యక్రమాల నిర్వహణతో, పేదలకు సంక్షేమాన్ని అందించడంలో దేశానికే ఆంధ్రప్రదేశ్ రోల్ మోడల్ గా నిలుస్తుందని ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ., స్వార్థ రాజకీయాల కోసం దేవుడిని కూడా వాడుకుంటున్న నీచ చరిత్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీది అని విమర్శించారు. చట్ట సభల్లో దేవుడి ఫొటోతో రాజకీయ నినాదాలు చేయడం దేశంలోనే ఇంత వరకు ఎక్కడా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి విధానాలను ప్రజలు కూడా ఉపేక్షించరని ఆయన హెచ్చరించారు. మహాపచారం చేసి కూడా బుకాయించడం కేవలం వైసీపీ నేతలకు మాత్రమే చెల్లుతుందని మంత్రి గొట్టిపాటి ఎద్దేవా చేశారు. ఏదేమైనా వైఎస్సార్ కాంగ్రెస్ పాపాలను భరించడానికి ప్రజలెవరూ సిద్ధంగా లేరని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

# ప్రింటింగ్ రంగంలో కొత్త అధ్యాయం



రాయల్ జర్నలిజం ( ఒంగోలు) ఫిబ్రవరి 21 : హై స్పీడ్... హై క్వాలిటీ... ఒంగోలు ప్రింటింగ్ రంగంలో కొత్త అధ్యాయం ప్రారంభం!ఒంగోలు నగరంలో నీ అద్దంకి బస్టాండ్ సమీపంలోని క్రియేటివ్ ఫ్లెక్స్ షాప్ లో అత్యాధునిక ఎక్స్ ప్రింటింగ్ మిషన్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు స్వయంగా నూతన మిషన్‌ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఒంగోలు పట్టణంలో ఆధునిక సాంకేతికతతో ముందడుగు వేస్తున్న క్రియేటివ్ ఫ్లెక్స్ యాజమాన్యాన్ని అభినందించారు. వ్యాపారంలో నాణ్యత, వేగం, విశ్వసనీయత ఉంటే విజయమే లక్ష్యమని, సంస్థ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.షాప్ ప్రొప్రైటర్ కాట్రగడ్డ వంశీ మాట్లాడుతూ, ప్రకాశం జిల్లాలోనే మొదటిసారిగా అత్యధిక స్పీడ్ మరియు హై క్వాలిటీతో పనిచేసే నూతన ఎక్స్ ప్రింటింగ్ మిషన్‌ను ప్రారంభించడం గర్వకారణమని తెలిపారు. ఈ మిషన్‌ను ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ చేతుల మీదుగా ప్రారంభించడం తమకు ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. పాత కస్టమర్లు, మిత్రులు, శ్రేయోభిలాషులందరికీ మరింత మెరుగైన సేవలను హై స్పీడ్ -- హై క్వాలిటీతో అందిస్తామని హామీ ఇచ్చారు. కస్టమర్లకు ఎప్పుడూ అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రవి శంకర్ గ్రూప్ అధినేత, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్, ప్రముఖ పారిశ్రామికవేత మండవ మురళీకృష్ణ ,ఒంగోలు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు పర్వత రెడ్డి కిషోర్, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్ తదితర ప్రముఖులు పాల్గొని అభినందనలు తెలిపారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# రూడ్‌సెటీలో మహిళలకు ఉచిత కంప్యూటర్ టాలీశిక్షణ

రాయల్ జర్నలిజం (ఒంగోలు), ఫిబ్రవరి 21:
ఒంగోలు నగరంలోని భాగ్యనగర్ నదలి రూడ్ సెట్ సంస్థలో ఈనెల 25వ తేదీ నుండి 38 రోజుల పాటు మహిళలకు కంప్యూటర్ టాలీ నందు ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంకు గ్రామీణ ప్రాంతంలోని నిరుద్యోగ మహిళలు అర్హులని, వయసు 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలు కలిగి ఉండవలెనని, అలాగే ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ కలిగి ఉండవలెనని, శిక్షణ కాలంలో భోజనం, వసతి సౌకర్యాలు ఉచితంగా కల్పించబడుతుందని తెలియజేశారు. మరిన్ని వివరాలకు 8309915577 నెంబరును సంప్రదించవలెనని తెలియజేశారు.

# ఘనంగా మాతృభాషా దినోత్సవం



రాయల్ జర్నలిజం (ఒంగోలు), ఫిబ్రవరి 21:
అంతర్జాతీయ తెలుగు బాషా దినోత్సవం కార్యక్రమాన్ని ఒంగోలులోని ప్రకాశం జిల్లా కేంద్ర గ్రంధాలయం నందు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు తల్లి విగ్రహానికి, తెలుగు భాసోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి మాతృభాషా ప్రాముఖ్యతను తెలియజేశారు. ముందుగా మూడో శనివారం సందర్భంగా స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రంధాలయ పరిసరాలు పరిశుభ్రపరిచి పలు విభాగాల్లో పుస్తకాలు వరుస క్రమంలో ఉంచారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా గ్రంధాలయ సంస్థ ఇంచార్జి కార్యదర్శి జివి. శివారెడ్డి, ఇంచార్జి డిప్యూటీ లైబ్రేరియన్ కాళహస్తి సంపూర్ణ, గ్రంధాలయం అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ మధుర శ్రీ, జ్వాలా నరసింహం, గ్రంథాలయ, కార్యాలయ సిబ్బంది, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డికి గ్లోబల్ ఇంపాక్ట్ అవార్డు



రాయల్ జర్నలిజం (చీరాల), ఫిబ్రవరి 21:
చీరాలకు చెందిన మదర్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు మున్నంగి నాగిరెడ్డికి గ్లోబల్ ఇంపాక్ట్ అవార్డు 2026 లభించింది. ఈ మేరకు అంతర్జాతీయ గుర్తింపు కలిగిన మనం ఫౌండేషన్ అధిపతి డాక్టర్ కె. చక్రవర్తిచే మున్నంగి నాగిరెడ్డికి గ్లోబల్ ఇంపాక్ట్ అవార్డు 2026 ఆన్లైన్ ద్వారా శనివారం పంపించడం జరిగింది. మదర్ సర్వీస్ సొసైటీ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రకటించి పంపించడం జరిగిందని నాగిరెడ్డి తెలియజేశారు. అవార్డు గ్రహీత మున్నంగి నాగిరెడ్డి ఈ సందర్భంగా స్పందిస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని, సమాజ సేవకు మా వంతు లోపం లేకుండా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా పలు స్వచ్ఛంద సంస్థలు నాగిరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# చంచల్‌గూడ జైలు ములాఖత్‌లలో ఉగ్రకుట్ర.. స్పందించిన పోలీసు అధికారి

## ఉగ్రకుట్రల వార్తలన్నీ వదంతులే అన్న డీఐజీ




హైదరాబాద్: హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలు ములాఖత్‌లలో ఉగ్రకుట్రకు ప్రణాళికలు రచించారనే ప్రచారంపై పోలీసు ఉన్నతాధికారులు స్పందించారు. ఉగ్రకుట్రల వార్తలన్నీ వదంతులేనని స్పష్టం చేశారు. ఈ మేరకు డీఐజీ శ్రీనివాస్ మాట్లాడుతూ, రెండు రోజులుగా సామాజిక మాధ్యమాలు, కొన్ని ఛానళ్లలో చంచల్‌గూడ జైలు నుంచి ఉగ్రకుట్ర అని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోందని, ఇందులో ఎలాంటి వాస్తవం లేదని తెలిపారు.జాతీయ భద్రతకు సంబంధించిన అంశాల్లో ఏదైనా విషయాన్ని ప్రసారం చేయడానికి ముందు నిజానిజాలు ధృవీకరించుకోవాలని సూచించారు. బాధ్యతాయుతమైన మీడియా ఛానళ్లు ఇలాంటి విషయాలలో అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.ప్రముఖ ఛానళ్లలో ఇలాంటి వార్తలు వస్తే ప్రజలు భయాందోళనకు గురవుతారని అన్నారు. ప్రజల్లోని ఆందోళన తొలగించడానికే ఈరోజు మీడియా ముందుకు వచ్చామని అన్నారు. చంచల్‌గూడ జైల్లో లష్కరేకు చెందిన ఉగ్రవాది ఒక్కడే ఉన్నాడని తెలిపారు. అతనికి కూడా భార్యతో తప్ప ఎవరితోనూ ములాఖత్ లేదని స్పష్టం చేశారు.

# 144 సెక్షన్ అమలు



రాయల్ జర్నలిజం ( మార్కాపురం) ఫిబ్రవరి 21: ఇంటర్మీడియేట్ పరీక్షలకు పటిష్ట బందోబస్త్ ఏర్పాటు: ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు... జిరాక్స్ సెంటర్లు మూసివేతపరీక్షా కేంద్రాలకు ఎలాంటి స్మార్ట్ వాచ్, మొబైల్ ఫోన్స్, ఐపాడ్ మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు.మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ వంటి చర్యలకు విద్యార్థులు ఎవరైనా పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.ఈ నెల 23 నుంచి మార్చి 24 వరకు ప్రతీ రోజు ఉదయం 9 నుండి మధ్యాహ్నం12 గంటల వరకు నిర్వహించు ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా జరిగేలా పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ , తెలియచేసారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుందని తెలిపారు. పరీక్షా పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఆర్మ్డ్ గార్డులను పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, పరీక్ష పేపర్లు కేంద్రాలకు తీసుకొచ్చేటప్పుడు, సమాధాన పత్రాలు తీసుకెళ్లేటప్పుడు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాలు ఆవరణలో బయట వ్యక్తులు లేకుండా చర్యలు తీసుకున్నామని, పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయిస్తున్నామని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు మరియు డ్రోన్ కెమెరాలు నిఘా ఉంటుంది.ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా 79 కేంద్రాలలో ఇంటర్ పరీక్షలు జరుగుతాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కేంద్రాలలో అవసరమైన వరకు బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని, ఎలాంటి అవకతవకలు, మాల్ ప్రాక్టీసుకు అవకాశం లేకుండా పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని పోలీస్ అధికారులకు ఎస్పీ , ఆదేశించారు.ఇంటర్మీడియట్ పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావరణ నిర్వహించేందుకు ఇతర శాఖల సమయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేసామని, ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్ బృందాలను ఏర్పాటు చేసామని, పరీక్షలు జరుగు సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్లు నిరంతరం తిరుగుతూ ఉంటాయని, పరీక్షా సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. విద్యార్థులు ఉదయం 9 గంటలు దాటితే పరీక్ష కేంద్రంలోనికి అనుమతించబోరని, కావున దయచేసి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి సరైన సమయంలో పరీక్షా కేంద్రానికి చేరుకునేలా చూడాలని సూచించారు.పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులతో పాటు పరీక్షా కేంద్రం వద్ద విధులు నిర్వహించే అన్ని శాఖల సిబ్బంది కూడా ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతి లేదన్నారు. చిట్టీలు, పుస్తకాలు పెట్టి మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ కు విద్యార్థులు ఎవరైనా పాల్పడితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా ఏ పరీక్షా కేంద్రం వద్ద అయినా ఎటువంటి చిన్న ఘటన జరిగిన వెంటనే డయల్ 100/112 లేదా జిల్లా పోలీస్ వాట్సాప్ 9121102266 కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ , తెలియచేసారు......

# సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ అవార్డు గ్రహీత నీలిమకు ఘన సన్మానం



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 21:
గత జనవరిలో హైదరాబాదులో నిర్వహించిన సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ లో స్పెషల్ ఇన్నోవేటివ్ బహుమతి గెలుచుకొని వేటపాలెం పట్టణానికి జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చినటువంటి బత్తుల నీలిమను వేటపాలెం క్లస్టర్ కాంప్లెక్స్ ప్రైమరీ టీచర్స్ శనివారం ఘనంగా సన్మానించారు. వేటపాలెం క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాల అనంతరం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో స్థానిక భౌతిక శాస్త్ర ఉపాధ్యాయని నీలిమను సన్మానించడానికి కాంప్లెక్స్ చైర్మన్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు దేవరకొండ సరోజిని ఆధ్వర్యంలో ప్రత్యేక అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో మరియు జాతీయస్థాయిలో 'ప్రకృతి వనరులతో సుస్థిర భవిష్యత్తు' అనే కాన్సెప్ట్ తో అద్భుతమైన వైజ్ఞానిక ప్రదర్శనతో తెలుగు రాష్ట్రాల ఎస్.సి.ఈ.ఆర్.టి. డైరెక్టర్లు కృష్ణారెడ్డి, రమేష్ చేత ప్రత్యేక ప్రశంసలు అందుకొని, ప్రధమ, స్పెషల్ ఇన్నోవేటివ్ బహుమతులు పొందిన నీలిమ వేటపాలెం మండలానికే గర్వకారణం అన్నారు. ప్రైమరీ క్లస్టర్ కాంప్లెక్స్ సెక్రటరీ ఎం. నిర్మల మాట్లాడుతూ నీలిమ సాధించిన విజయం మండలంలోని టీచర్లందరికీ ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందని, ఇది మా అందరి విజయమని, ఆమెకు సన్మానం నిర్వహించే అవకాశం లభించినందుకు గర్విస్తున్నామన్నారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులలో వినూత్నమైన ఆలోచనలు పెంపొందించి సైన్స్ ప్రాజెక్టులు తయారు చేయిస్తామన్నారు. అనంతరం కాంప్లెక్స్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులందరూ నీలిమను శాలువా, పూలదండ, పూల బోకే, బహుమతులతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత నీలిమ మాట్లాడుతూ మండలంలోని టీచర్లందరి చేత సన్మానించబడటం ఎంతో ఆనందంగా ఉందని, ఈ సన్మానం నా బాధ్యతలను మరింత పెంచిందని, భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులను ప్రోత్సహించి, సైన్సు ప్రాజెక్టు లు తయారు చేయడంలో ప్రత్యేక శిక్షణ ఇస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ టీచర్లు, మండలంలోని ప్రైమరీ టీచర్లు పాల్గొన్నారు.

# పౌరుషాల గడ్డ పల్నాడులో స్వచ్ఛాంధ్ర ఘోష





(మొదటి పేజీ తరువాయి)
సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం దేశానికి ఆదర్శమని పేర్కొంటూ, పింఛన్ల పంపిణీ, తల్లికి వందనం, స్త్రీశక్తి, దీపం, అన్నదాత సుఖీభవ వంటి పథకాల ద్వారా కోట్లాది కుటుంబాలకు మేలు జరుగుతోందన్నారు. సమాజంలోని అట్టడుగున ఉన్నవారికి ఆర్థిక బలాన్ని చేకూర్చేందుకు పీ4 కార్యక్రమం ద్వారా మార్గదర్శకులు ముందుకు రావడం అభినందనీయమన్నారు.దేశ రాజధానిలో నిర్వహించిన కృత్రిమ మేధస్సు సదస్సును ప్రస్తావిస్తూ, విద్య, వైద్యం, వ్యవసాయం రంగాల్లో సాంకేతిక వినియోగం విస్తరిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి వేగవంతమవుతోందని, కొత్త పెట్టుబడులతో లక్షలాది యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని పేర్కొన్నారు.వినుకొండ నియోజకవర్గంలో ఆసుపత్రి విస్తరణ, అత్యవసర చికిత్స కేంద్రం, మూత్రపిండ శుద్ధి కేంద్రం ఏర్పాటుతో పాటు వ్యవసాయ, పశువైద్య కళాశాలల ఏర్పాటును పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. పట్టణ బస్టాండ్‌ను ఆధునీకరించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.కార్యక్రమం అనంతరం స్వచ్ఛ రథాలను ప్రారంభించి, వివిధ శాఖల ప్రదర్శన స్టాళ్లను సందర్శించారు. పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి వారి సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. స్వచ్ఛతలో ప్రతి పౌరుడి భాగస్వామ్యంతోనే రాష్ట్రం స్వర్ణాంధ్ర దిశగా దూసుకుపోతుందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు.



# చెన్నై, బెంగళూరు వెళ్లేవారికి ఊరట..

## రూ.8,925 కోట్లతో రెండు కొత్త హైవేలు.. ఆ జిల్లాకు మహర్దశ



అమరావతి :ఏపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా జాతీయ రహదారుల నిర్మాణం, గతంలో ఉన్నవాటి విస్తరణపై ఫోకస్ పెట్టింది. కేంద్రం సాయంతో ప్రాజెక్టుల పనులు వేగవంతం చేసింది. అయితే చిత్తూరు జిల్లాలో రెండు ప్రధాన హైవేల పనులు ముగింపు దశకు వచ్చాయి. చిత్తూరు టు తచ్చూరు ఆరు వరుసలుగా హైవే పనులు ముగింపు దశకు వచ్చాయి. అలాగే చెన్నై-బెంగళూరు హైవే పనులు కూడా చివరి దశలో ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా హైవేలపై ఫోకస్ పెట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరులో కీలకమైన చిత్తూరు- తచ్చూరు ఎక్స్‌ప్రెస్ హైవే పనులు పూర్తయ్యాయి.. మరో నెలలో ఈ హైవేను ప్రారంభించే అవకాశం ఉంది అంటున్నారు. అప్పటి నుంచి హైవేపై వాహనాల రాకపోకలకు అనుమతి ఇస్తారు.. ఈ మేరకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. 2022లో చిత్తూరు- తచ్చూరు 6 లేన్ ఎక్స్‌ప్రెస్ హైవే పనుల్ని రూ.4వేల అంచనా వ్యయంతో ప్రారంభించారు. ఈ ఎక్స్‌ప్రెస్ హైవే చిత్తూరు సమీపంలోని మాపాక్షి దగ్గర ప్రారంభం అవుతుంది. తమిళనాడులోని తచ్చూరు వరకు నాలుగు ప్యాకేజీలుగా పనులు పూర్తి చేశారు.ఈ హైవేలో మొదటి ప్యాకేజీ ఏపీలో 38.8 కిలో మీటర్లు ఉంటే.. తమిళనాడులో 5 కిలోమీటర్లు ఉంది. రెండో ప్యాకేజీ ఏపీలో 5.88 కిలోమీటర్లు కాగా.. తమిళనాడులో 11.70 కిలోమీటర్లు ఉంది. మూడో ప్యాకేజీ ఏపీలో 30.32 కిలోమీటర్లు.. తమిళనాడులో 4.34 కిలోమీటర్ల పొడవున ఉంది. నాలుగో ప్యాకేజీ 20 కిలోమీటర్లు తమిళనాడులో ఉంది. ఈ హైవే చిత్తూరు జిల్లాలో 62.3 కిలోమీటర్లు.. తిరుపతి జిల్లాలో 12.7 కిలోమీటర్లు ఉంది.. తమిళనాడులో మిగిలింది ఉంది. చిత్తూరు, గంగాధరనెల్లూరు, శ్రీరంగరాజపురం, నగరి దగ్గర ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు ఉంటాయి. ఈ హైవేలో నాలుగు చోట్ల మాత్రమే వాహనాల్ని అనుమతిస్తారు. ఈ హైవేతో పారిశ్రామికంగా, ఐటీ పరంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందంటున్నారు. ఈ హైవేను తమిళనాడులోని ఎన్నూరు పోర్టుకు కనెక్ట్ చేస్తున్నారు.చిత్తూరు- తచ్చూరు ఎక్స్‌ప్రెస్ హైవేతో పాటుగా చిత్తూరు జిల్లాలో చెన్నై-బెంగళూరు ఎక్స్‌ప్రెస్ హైవే పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే ఈ హైవేలో బెంగళూరు- వి కోట మధ్య రాకపోకల్ని అనుమతిస్తున్నారు. వి కోట నుంచి బంగారుపాళ్యం వరకు 90శాతానికిపైగా పనులు పూర్తి చేశారు. అయితే అటవీశాఖ అనుమతుల కారణంగా మొగిలి ఘాట్ దగ్గర పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్‌లోగా పనులు పూర్తి చేయాలని భావిస్తున్నారు. చిత్తూరు జిల్లాలో మూడు ప్యాకేజీలుగా ప్రాజెక్టు అంచనా విలువ రూ.4,925కోట్లుగా ఉంది. ఈ హైవేకు చిత్తూరు జిల్లాలోని కమ్మనపల్లె, మొగిలి, రామాపురం దగ్గర ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు కూడా ఉన్నాయి.

# నారా లోకేష్‌కు థ్యాంక్స్ చెప్పిన వైసీపీ కార్యకర్త..



అమరావతి :మంత్రి నారా లోకేష్ పెద్ద మనసు చాటుకున్నారు. ఆపదలో ఉన్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తకు అండగా నిలబడ్డారు. అతడి కష్టాన్ని గురించి తెలిసి వెంటనే స్పందించారు.. అవసరమైన సాయం చేశారు. తన తండ్రి రోడ్డు ప్రమాదంలో గాయపడిన ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని ట్వీట్ చేశారు. వెంటనే స్పందించిన అవసరమైన సాయం చేశారు. ఆ వెంటనే వైసీపీ కార్యకర్త స్పందించి మంత్రి లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు.రాజకీయాలు వేరు, వ్యక్తిగత విషయాలు వేరు.. ఎవరైనా ఆపదలో ఉంటే రాజకీయాలు, బంధుత్వాలు వంటి విషయాలను పక్కన పెట్టి సాయం చేయాల్సిందే. అదే రాజకీయాల్లో అయితే పార్టీలకు అతీతంగా చేయూత అందించాల్సిందే. మంత్రి నారా లోకేష్ కూడా సరిగ్గా అలాగే చేశారు.. తన గొప్ప మనసును చాటుకున్నారు. కష్టాల్లో ఉన్న ఓ వైఎస్సార్‌సీపీ కార్యకర్తకు అండగా నిలిచి సాయం చేశారు. తన తండ్రి ఆరోగ్య పరిస్థితి చూసి మంత్రి లోకేష్ సాయం చేసినందుకు థ్యాంక్స్ చెప్పారు ఆ వైఎస్సార్‌సీపీ కార్యకర్త . పార్టీలు ముఖ్యం కాదు సాటి మనిషికి సాయం చేయాలని నిరూపించారు.ఎక్స్ (ట్విట్టర్)లో యాక్టివ్‌గా ఉండే వైఎస్సార్‌సీపీ కార్యకర్త భాస్కర్‌కు ఇబ్బంది వచ్చింది. ఆయన తండ్రి అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరారు. తన పరిస్థితిని వివరిస్తూ భాస్కర్ ట్వీట్ చేశారు. 'మీ కోసం పార్టీ కోసం నాకున్న శక్తి మేర కష్టపడుతున్న వైఎస్ జగన్ అన్న, మా నాన్న గారికి యాక్సిడెంట్ అయ్యింది.. ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. నా శక్తి మేర ఖర్చు పెట్టాను.. కొంచెం అండగా నిలబడి ఆదుకోండి' అంటూ ట్వీట్ చేశారు. జగన్‌తో పాటుగా మంత్రి నారా లోకేష్‌ను కూడా ట్యాగ్ చేశారు. మరికొందరు నెటిజన్లు కూడా సాయం చేయాలని కోరుతూ నారా లోకేష్‌ను ట్యాగ్ చేశారు.ఆ వెంటనే మంత్రి నారా లోకేష్ స్వయంగా స్పందించారు. మీ నాన్నగారికి జరిగిన ప్రమాదం గురించి విని బాధపడ్డాను భాస్కర్. ఆయన త్వరగా, పూర్తిగా కోలుకోవాలని నేను మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను. మీ నాన్నకు అవసరమైన సహాయాన్ని ఎలా అందించాలో మా టీమ్ చూసుకుంటుంది' అని మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు. అయితే వైఎస్సార్‌సీపీ కార్యకర్తను నారా లోకేష్ టీమ్ సంప్రదించి అవసరమైన చర్యలు తీసుకుంది. ఆ వెంటనే భాస్కర్ మరో ట్వీట్ చేశారు. థ్యాంక్యూ.. నారా లోకేష్ అన్నగారు.. పార్టీ చూడకుండా మా నాన్న గారి పరిస్థితి గురించి చెప్పగానే, ఒక్క అన్నలా సహాయం చెయ్యడానికి ముందుకి వచ్చినందుకు' అంటూ ధన్యవాదాలు తెలిపారు.

# ఫిబ్రవరి 26 నుండి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 21:
ఈనెల 26 నుంచి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రారంభమవుతుందని చీరాల నియోజకవర్గ జనసేన నాయకులు తెలిపారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలనుసారం ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ అలా అనిల్ కుమార్ సూచనల మేరకు మండలంలోని ఆమోదగిరిపట్నంలోని చీరాల నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం జనసేన నాయకులు పత్రికా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు, జనసేన పార్టీ చీరాల నియోజకవర్గ చేనేత వికాస విభాగ అధ్యక్షులు బుద్ధి శ్రీహర్ష, చీరాల ఐటీ కోఆర్డినేటర్ భూపతి మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఫిబ్రవరి 26వ తారీఖు నుండి మొదలయ్యే జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి బాపట్ల పార్లమెంటరీ పరిశీలిలకులుగా నియమితులైన ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజుకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సభ్యత్వ నమోదు అనేది సాదక్ లు నమోదు చేస్తారని చెప్పి ఎవరైతే జనసేన పార్టీ సిద్ధాంతాలు ఆకర్షితులై కొత్తగా సభ్యత్వం తీసుకోవాలనుకుంటారో వాళ్లు, సభ్యత్వాన్ని రెన్యువల్ చేయించుకోవాల్సిన వాళ్ళు రెండు రోజుల్లో విడుదల చేయబోయే వివిధ సాధక్ లను సంప్రదించి సభ్యత్వం తీసుకోవాల్సిందిగా కోరడమైనది. జనసేన నాయకులు ఆర్ కే. నాయుడు మాట్లాడుతూ గతంలో వాలంటరీ అనే పదాన్ని ఉపయోగించడం జరిగేది. జనసేన పార్టీకి ఉన్నతికి నిలబడే వాళ్లను మూడు విభాగాలుగా విభజిస్తూ ఉద్యమి, సాధక్, ప్రదాతలుగా అధ్యక్షులు వారు విభజించడం జరిగిందని, సాధకులు అనేవాళ్లు క్రియాశీలక సభ్యత్వాలను ఉద్యమి అనే విధానంలో కార్యకర్తలకు నమోదు చేయిస్తారని తెలియజేయడం జరిగినది. అలానే కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి వచ్చే సూచనలకు అనుగుణంగా సభ్యత్వాలు నమోదు చేసే సమయంలో సాధకులకు వచ్చే సాంకేతిక సమస్య సమస్యలను పరిష్కరించడానికి ఒక ప్రత్యేక సాంకేతిక అనుభవ ఉన్న ప్రతినిధిని ఏర్పాటు చేస్తారని, చీరాల నియోజకవర్గ పరిధిలో జరిగే ఐదవ విడత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభం చేయడం జరుగుతుందని రాబోయే రెండు రోజుల్లో దీనికి సంబంధించినటువంటి పూర్తి కార్యాచరణలను బాపట్ల పార్లమెంటు జిల్లా సభ్యత్వ నమోదు సమన్వయకర్తగా నియమితులైన ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, ఆలా అనిల్ కుమార్ తెలియజేస్తారని ప్రకటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బాసి పైడియ్య రెడ్డి, తోట అశోక్ చక్రవర్తి, పింజల సంతోష్ కుమార్, నూతక్కి రాకేష్, షేక్ హురుం భాష, బూడిద వరహాల రావు, దొగుపర్తి లలిత కుమార్, మాచర్ల నవీన్ పాల్గొన్నారు.

# వైసీపీ మాజీ ఎంపీ బుట్టారేణుక ఆస్తుల వేలం.. ఆ స్కూల్ భవనంతో పాటుగా మరికొన్ని ఆస్తులు



అమరావతి :మాజీ ఎంపీ బుట్టా రేణుక, ఆమె భర్త నీలకంఠ ఆస్తులు వేలం వేయనున్నారు. ఈ మేరకు ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ప్రకటనను జారీ చేసింది. 2018లో తీసుకున్నరూ.340 కోట్లు రుణం కాస్త రూ.782.07 కోట్ల వరకు పెరిగింది. ఈ క్రమంలో రుణం తిరిగి చెల్లించలేకపోవడంతో బుట్టా దంపతుల ఆస్తుల్ని వేలం వేయాలని ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ నిర్ణయం తీసుకుంది.వైఎస్సార్‌సీపీ మాజీ ఎంపీ బుట్టారేణుకకు చుక్కెదురైంది. ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ బుట్టా రేణుకతో పాటుగా ఆమె భర్త నీలకంఠ శివ ఆస్తుల్ని వేలం వేయాలని నిర్ణయం తీసుకుంది. బుట్టారేణుక దంపతులు గతంలో ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుంచి రూ.340 కోట్లు రుణం తీసుకున్నారు. అయితే మొదట్లో వాయిదాలు చెల్లించారు.. అయితే ఆ తర్వాత వాయిదాలు చెల్లించలేదు. మొత్తం వాయిదాలతో కలిపి రూ.782.07 కోట్ల వరకు బకాయిపడ్డారు. ఎల్ఐసీ ఈ బకాయిల్ని చెల్లించాలని నోటీసులు కూడా పంపించింది. ఆ సంస్థ, బుట్టా వర్గాల మధ్య ఒప్పందం కూడా కుదరలేదు.అందుకే ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.. బుట్టా దంపతులు తనఖా పెట్టిన ఆస్తుల్ని వేలం వేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు వేలం ప్రక్రియను కూడా ప్రారంభించారు. హెచ్ఎఫ్ఎల్ బెంగళూరు బ్రాంచి బుట్టా దంపతుల ఆస్తుల్ని (హైదరాబాద్ కేపీహెచ్‌బీ కాలనీలోని సర్వే నంబరు 1009, ఫేజ్-6లో వారికి ఉన్న 3,833.28 చదరపు గజాల స్థలం) వేలం వేయడానికి ప్రకటన విడుదల చేసింది. అయితే ఈ వేలం ప్రకటనలో మెరిడియన్ స్కూల్ భవనం కూడా ఉంది. ఈ మొత్తం ఆస్తి విలువ రూ.65 కోట్లు ఉన్నట్లు ఎల్ఐసీ నిర్ణయించింది. ఈ వేలానికి సంబంధించి ఈ-బిడ్ ఫారం దాఖలు చేసేందుకు ఈ ఏడాది మార్చి 23 వరకు అనుమతించారు. ఈ-వేలాన్ని మార్చి 24న వేస్తామని ఎల్ఐసీ సంస్థ ప్రకటించింది. బుట్టారేణుక, ఆమె భర్త ఆస్తుల వేలం అంశం చర్చనీయాంశంగా మారింది.2018లో బుట్టా రేణుక, ఆమె భర్త నీలకంఠలు రూ.310 కోట్లు రుణం తీసుకున్నారు. 15 ఏళ్ల కాలవ్యవధిలో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. ఈ రుణాన్ని బుట్టా పేరుతో ఉన్న మూడు సంస్థలకు ఉపయోగించారు. అయితే రుణం తీసుకున్న తర్వాత రూ.40 కోట్లు చెల్లించారు.. అయితే అసలు, వడ్డీ కలిపి రూ.340 కోట్లు చెల్లించాల్సి ఉంది. అయితే వడ్డీ భారం పెరగడంతో కొన్ని ఆస్తుల్ని అమ్మేసి రుణం రీషెడ్యూల్ చేయాలని అడిగారు. హెచ్ఎఫ్ఎల్ మాత్రం ఈ ప్రతిపాదనకు ఒప్పుకోలేదు. ఈ రుణం మొత్తానికి నెలసరి వాయిదా కింద రూ.3.40 కోట్లు చెల్లించాలి.. అయితే వారికి చెల్లింపులు భారంగా మారింది. ఆ తర్వాత చేసిన ప్రతిపాదనను కూడా హెచ్ఎఫ్ఎల్ తిరస్కరించింది. వీరిద్దరు రుణం చెల్లించడం ఆపేయడంతో హెచ్ఎఫ్ఎల్ ఎన్‌సీఎల్‌టీని ఆశ్రయించగా.. ఆ కేసు పెండింగ్‌లో ఉంది. అయితే గతంలోనే ఆస్తుల్ని వేలం వేసేందుకు సిద్ధంకాగా.. ఎవరూ ముందుకు రాలేదు. ఇప్పుడు తాజాగా ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ మరోసారి వేలం కోసం ప్రకటన జారీ చేసింది.

# సంచిలో బంగారం, డబ్బులు దొరికాయి.. వాళ్లు ఏం చేశారంటే





శ్రీకాకుళం : జిల్లాలో ఆర్టీసీ సిబ్బంది నిజాయితీని చాటుకున్నారు. ఓ ప్రయాణికుడు బస్సులో మరిచిపోయిన బంగారం, డబ్బుతో ఉన్న బ్యాగును తిరిగి అప్పగించారు. ఇలా ఆర్టీసీ సిబ్బంది నిజాయితీని చాటుకున్నారు. ఈ బ్యాగులో బంగారు గొలుసు, రింగులు, డబ్బులు సరిచూసి తిరిగి ప్రయాణికుడికి అప్పగించారు. నిజాయితీగా బంగారం ఉన్న బ్యాగును తీసుకొచ్చి ప్రయాణికుడికి తిరిగి అప్పగించిన ఆర్టీసీ సిబ్బందిని ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారు.దేశవ్యాప్తంగా బంగారం ధరలు ఆకాశాన్ని తాకాయి.. ఇలాంటి సమయంలో బంగారం దొరికితే ఏం చేస్తారు. ఏముంది చక్కగా తీసుకుని అక్కడి నుంచి జారుకుంటాము. అయితే శ్రీకాకుళం జిల్లాలో మాత్రం బంగారం దొరికినా తీసుకోలేదు.. నిజాయితీగా వ్యవహరించారు.. తిరిగి బాధితుడికి బంగారం అందించి ప్రశంసలు అందుకుంటున్నారు. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం సీతానగరానికి చెందిన సంతోష్‌కుమార్ ఫ్యామిలీతో కలిసి సోంపేట బస్టాండ్‌కు వచ్చారు. అక్కడ విశాఖపట్నం డిపోకు చెందిన బస్సు ఎక్కారు.. పలాస వెళ్లేందుకు సీటు తీసుకున్నారు.. కానీ ఏదో అర్జంట్ పని ఉందని హరిపురంలో దిగారు.సంతోష్‌కుమార్ కుటుంబం హడావిడిలో బంగారు ఆభరణాలు, డబ్బులు ఉన్న సంచిని బస్సులో మర్చిపోయారు.. బస్సు అక్కడి నుంచి వెళ్లిపోయింది. కొంతసేపటికి సంతోష్‌కుమార్‌కు బంగారం, డబ్బులున్న బ్యాగ్ కనిపించకుండా పోయిందని గమనించారు. వెంటనే ఆ బస్సును వెంబడించే ప్రయత్నం చేసినా.. ఫలితం లేకుండా పోయింది. ఆ వెంటనే ఆర్టీసీ అధికారులలకు ఫోన్ చేసి సంప్రదించారు. వెంటనే వారు ఆ వివరాలతో ఆరా తీశారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ ఆ సంచిని గుర్తించారు.. దానిని తీసుకెళ్లి శ్రీకాకుళం ఆర్టీసీ బస్టాండ్‌లో అందజేశారు.కొంతసేపటికి సంతోష్‌కుమార్ అక్కడికి చేరుకున్నారు. అనంతరం డిపో మేనేజర్ సూచనలు మేరకు ఆ బ్యాగును జాగ్రత్తగా సంతోష్‌కుమార్‌కు అందజేశారు. ఈ సంచిలో బంగారు గొలుసు, నాలుగు ఉంగరాలు, చెవిపోగులు, రూ.6,700 డబ్బులు ఉన్నాయి. బస్సులో మర్చిపోయిన బంగారం సంచిని ప్రయాణికుడికి అప్పగించిన ఆర్టీసీ సిబ్బందిని అందరూ ప్రశంసించారు. బంగారం దొరికితే తీసుకెళ్లి అమ్ముకునే మనుషులున్న ఈ రోజుల్లో.. ఆర్టీసీ సిబ్బంది మాత్రం నిజాయితీగా వ్యవహరించారు. బంగారం ఉన్న సంచిని తీసుకెళ్లి జాగ్రత్తగా అప్పగించారు. నిజాయితీగా వ్యవహరించిన ఆర్టీసీ బస్సు సిబ్బందిని అందరూ అభినందిస్తున్నారు. గతంలో కూడా ఆర్టీసీ బస్సుల్లో కొంతమంది బంగారం, డబ్బులతో పాటుగా విలువైన వస్తువుల్ని మర్చిపోయి వెళ్లిపోయిన ఘటనలు చాలానే ఉన్నాయి. అయితే ఆర్టీసీ సిబ్బంది మాత్రం నిజాయితీగా ప్రయాణికులు వస్తువుల్ని తిరిగి తీసుకొచ్చి అప్పగించిన సందర్భాలు చాలానే ఉన్నాయి.

# ఏపీలోని ఆ ఏపీఎస్ఆర్టీసీ డిపో మూసివేత.. బస్సులు పక్క డిపోలకు కేటాయింపు, ఎందుకంటే!

అమరావతి :విజయవాడ సమీపంలో సిటీ బస్సులకు సంబంధించి ముఖ్యమైన విద్యాధరపురం బస్ డిపో సేవలు ఆగిపోనున్నాయి. ఈ డిపోన ఖాళీ చేయాలని ఆర్టీసీ విజయవాడ రీజనల్ అధికారులకు ఆదేశాలు అందాయి. ఈ మేరకు ఈ డిపోను ఖాళీ చేసే ప్రక్రియ మొదలైంది. నెలలో మొత్తం డిపో ఖాళీ చేసే ప్రక్రియ పూర్తి చేయనున్నారు. ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ కోసం విద్యాధరపురం డిపోను కేటాయిస్తున్నారు.విజయవాడ సమీపంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్ డిపోను ఖాళీ చేయబోతున్నారు. ఆర్టీసీ అధికారులు విద్యాధరపురం బస్ డిపోను పూర్తిగా ఖాళీ చేయడానికి ఏర్పాట్లు చేపట్టారు. హైదరాబాద్‌కు చెందిన జీరో 21 లిమిటెడ్ నుంచి విద్య?ృత్ బస్సులను అద్దె ప్రాతిపదికన తీసుకోవాలని నిర్ణయించారు. పినాకిల్ అనే సంస్థకు విద్యుత్ బస్సుల నిర్వహణను అప్పగించారు. విద్యాధరపురం బస్ డిపోను పినాకిల్ సంస్థకు కేటాయిస్తారు. అక్కడ చార్జింగ్ స్టేషన్లు, రిపేర్లు, ఇతర నిర్వహణ వంటివి చేస్తారు. ఈ మేరకు విద్యాధరపురం బస్ డిపోకు అవసరమైన విద్యుత్ కనెక్షన్ కోసం ఇప్పటికే విద్యుత్ శాఖకు ఆర్టీసీ అధికారులు దరఖాస్తు చేశారు. ఈ ప్రక్రియను నెల రోజుల్లో పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు.విద్యాధరపుర బస్ డిపోలో మొత్తం 93 బస్సులు ఉంటే.. ఐదు బస్సులు మాత్రం స్పేర్ ఉంటాయి. మిగిలిన 88 బస్సులు తిరుగుతున్నాయి.. వీటిలో ఐదు సూపర్ లగ్జరీలు ఉన్నాయి. మిగిలిన 83 సిటీ బస్సులు కాగా.. విజయవాడలో సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. విజయవాడ రూరల్ గ్రామాలకు కొన్ని బస్సులు వెళతాయి. ఈ క్రమంలో విద్యాధరపురం బస్ డిపోలోని బస్సుల్ని ఆ దగ్గరలోనే ఉన్న గవర్నర్‌పేట-1, గవర్నర్ పేట-2, ఇబ్రహీంపట్నం బస్ డిపోలకు 45 సిటీ బస్సుల్ని కేటాయించాలని ఆర్టీసీ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. మరో 43 బస్సుల్లో ఐదు సూపర్ లగ్జరీ బస్సుల్ని ఆటోనగర్ బస్ డిపోకు పంపిస్తారు. మిగిలిన వాటిలో 20 బస్సులు గన్నవరం డిపోకు, 19 బస్సులు ఉయ్యూరు డిపోకు, 2 బస్సులు నూజివీడు డిపోకు, రెండు బస్సులు జగ్గయ్యపేట డిపోకు కేటాయించారు.ఇదిలా ఉంటే.. ఆర్టీసీ ఉద్యోగులు ఈ నిర్ణయంపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు. పినాకిల్ ప్రైవేట్ సంస్థకు విద్యాధరపురం బస్ డిపోను అప్పగించటంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డిపోను ఖాళీ చేయమని ఆర్టీసీ అధికారులు ఆదేశాలు ఇవ్వడంతో వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ బస్సులు బాధ్యతను అద్దె ప్రాతిపదికన ఇవ్వడం మంచిదేనని.. కానీ డిపోను ఇవ్వొద్దని ఉద్యోగులు కోరుతున్నారు. ఈ డిపోను ఇవ్వకుండా.. గొల్లపూడిలో ఉన్న ఆర్టీసీ స్థలాన్ని కానీ, విద్యాధరపురంలోని జోనల్ వర్క్‌షాప్ పక్కనే ఉన్న స్థలాన్ని కాని పినాకిల్ సంస్థకు ఇవ్వాలంటున్నారు. అక్కడ ఎలక్ట్రిక్ బస్సుల మెయింటెనెన్స్ చేయటం కుదురుతుందని ఆర్టీసీ సిబ్బంది చెబుతున్నారు. ఈ విద్యాధరపురం ఆర్టీసీ బస్ డిపోలో బస్సుల్ని ఇతర డిపోలకు కేటాయించారు.. అయితే సిబ్బంది పరిస్థితి ఏంటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. సిబ్బంది ఏ డిపోకు వెళ్లాలనుకుంటున్నారో ఆప్షన్ ఇస్తారేమో అనేది క్లారిటీ లేదు. అయితే ఆర్టీసీ డిపోలో ఉద్యోగుల కేటాయింపుపై త్వరలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది అంటున్నారు. మొత్తం మీద విద్యాధరపురం ఆర్టీసీ బస్ డిపో ఖాళీ చేయడం చర్చనీయాంశంగా మారింది.

## మరో అవినీతి కేసులో హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ



హైదరాబాద్ : హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణపై మరో అవినీతి కేసు నమోదైంది. అధికార దుర్వినియోగానికి పాల్పడినందుకు ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఇక గతంలో అక్రమాస్తుల కేసులో అతడు అరెస్ట్ అయి జైలుకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఆదాయానికి మించి దాదాపు రూ.300 కోట్ల అక్రమాస్తులు కూడబెట్టినట్లు ఏసీబీ గుర్తించింది.హెచ్ఎండీఏ మాజీ ప్లానింగ్ డైరెక్టర్, తెలంగాణ రెరా మాజీ కార్యదర్శి శివబాలకృష్ణ ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో గతంలో అరెస్ట్ అయి జైలుకు వెళ్లిన సంగతి తెలిసిందే. రెండేళ్ల క్రితం అతడి ఇంట్లో సోదాలు జరిపిన ఏసీబీ అధికారులు వందల కోట్ల అక్రమాస్తులు గుర్తించారు. మార్కెట్ విలువ ప్రకారం.. అతడి అక్రమాస్తి రూ.300 కోట్లకు పైగానే ఉంటుందని తెలిపారు. తాజాగా మరో అవినీతి కేసులో శివబాలకృష్ణపై కేసు నమోదైంది. అధికార దుర్వినియోగానికి సంబంధించిన కేసు తాజాగా నమోదైంది. తన ప్లాటు ప్రభావితమయ్యేలా లేఅవుట్ రూపొందించి అన్యాయం చేశారంటూ గచ్చిబౌలికి చెందిన మహిళ చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు ఫైల్ చేశారు.2022లో ఎంఏయూడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జీవో 170ని జారీ చేశారు. ఆ సమయంలో శివబాలకృష్ణ హెచ్ఎండీఏ డైరెక్టర్‌గా ఉండగా.. ఒరిజినల్ మాస్టర్‌ప్లాన్‌లో మార్పులు చేస్తూ తమ భూములను సమీపంలోని 100 ఫీట్ల రోడ్డుకు కలిపేలా భూసేకరణ జరపాలంటూ కొందరు ప్రైవేటు వ్యక్తులు చేసిన విజ్ఞప్తి మేరకు జీవో 170ని జారీ చేశారు. దీంతో 337 సర్వే నంబరులోని 70 అడుగుల తన ప్లాట్ ప్రభావితమవుతోందంటూ సదరు బాధితురాలు అభ్యంతరం వ్యక్తం చేశారు. మాస్టర్‌ప్లాన్‌లో మార్పులు చేస్తూ జీవో ఇవ్వడాన్ని ఆమె సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు. దీంతో ఆ జీవోను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఆ తర్వాత తన ప్లాటులో భవనాన్ని నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వాలంటూ బాధితురాలు హెచ్ఎండీఏకు దరఖాస్తు చేయగా.. ఉద్దేశపూర్వకంగా పెండింగ్‌లో పెట్టారు. ఉన్నతాధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారని బాధితురాలు ఏసీబీని ఆశ్రయించింది. దీనిపై ఏసీబీ డైరెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు సీఐయూ డీఎస్పీ ప్రాథమిక దర్యాప్తు నిర్వహించి నివేదిక సమర్పించారు. ఈ మేరకు జీవో జారీలోనే అక్కమాలు ఉన్నాయని.. శివబాలకృష్ణపై కేసు నమోదు చేశారు. ఈ దర్యాప్తును సీఐయూ డీఎస్పీ లక్ష్మీకాంత్‌రెడ్డికి అప్పగించారు. ఈ వ్యవహారంలో ఇంకా ఎవరైనా ఉన్నతాధికారుల పాత్ర ఉందా? అని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద ఉద్రిక్తత.. కాంగ్రెస్ నేత కారుకు నిప్పు



కామారెడ్డి: ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి క్యాంప్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, అరోరా భూములపై ఇరు పార్టీల నేతల సవాళ్ల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకుడు గీరెడ్డి మహేందర్‌రెడ్డి ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి వచ్చారు. దీంతో పోలీసులు ఆయన్నుఅదుపులోకి తీసుకున్నారు. అక్కడే ఉన్న కాటిపల్లి అనుచరులు, బీజేపీ శ్రేణులు మహేందర్‌రెడ్డి కారును ధ్వంసం చేశారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి, కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీ మధ్య సవాళు ప్రతిసవాళ్లతో పొలిటికల్ వార్ మట్నదలైంది. ఇవాళ ఉదయం ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి క్యాంప్ కార్యాలయం వద్ద హై టెన్షన్ నెలకొంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేపట్టాయి. మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు గీరెడ్డి మహేందర్‌రెడ్డి.. ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి వచ్చారు. ఎమ్మెల్యే కాటిపల్లికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో మహేందర్‌రెడ్డి కారును బీజేపీ కార్యకర్తలు ధ్వంసం చేశారు. అడ్డుకునే ప్రయత్నం చేసిన పోలీసులతో వాగ్వాదానికి దిగారు.ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భూములు, అరోరా కాలేజీ భూములు, శిశు మందిర్ పాఠశాల విషయంలో కాంగ్రెస్, బీజేపీ నేతలు సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకున్న క్రమంలో కామారెడ్డిలో హైటెన్షన్ వాతావరణం నడుస్తోంది. ఈ క్రమంలో దమ్ముంటే చర్చకు రావాలంటూ కాంగ్రెస్ నాయకులకు ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి సవాల్ విసిరారు. ఇవాళ ఉదయం శిశుమందిర్ వద్దకు చర్చకు రావాలని షబ్బీర్ అలీని ఛాలెంజ్ చేశారు. దీంతో కాంగ్రెస్ నేతలు శనివారం ఉదయం ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి క్యాంపు ఆఫీసు దగ్గరికి చేరుకున్నారు. ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో బీజేపీ, కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కాంగ్రెస్ నేత మహేందర్ రెడ్డి కారును బీజేపీ కార్యకర్తలు ధ్వంసం చేశారు. కారు అద్దాలు ధ్వసం చేయటంతో పాటు రోడ్డుపైనే పల్టీలు కొట్టించారు. అనంతరం కారుకు నిప్పు పెట్టారు. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసినా వినలేదు. అప్రమత్తమైన పోలీసులు మంటల్ని ఆర్పేశారు.ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భూములకు సంబంధించి తనపై కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలకు సాక్ష్యాలు తీసుకొని శనివారం ఉదయం 10 గంటలకు స్థానిక శిశు మందిర్ వద్దకు రావాలని, తాను స్వయంగా వస్తానని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాలేజీ భూముల నుంచి స్థలాలు పొందిన సంస్థల ప్రతినిధులు, అధికారులు వస్తారన్నారు. నిజానిజాలు నిర్ధారణ చేసుకునేందుకు కాంగ్రెస్ నాయకులు సాక్ష్యాలతో రావాలని కోరారు. అయితే, కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు వద్దకు వెళ్లడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రస్తుతం కాటిపల్లిని పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు. అయినా అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఉండటంతో భారీగా పోలీసులను మెహరించారు.

## అమరావతికి 20 ఎకరాలిచ్చిన హైదరాబాద్ వాసి.. భూముల పత్రాలు తీసుకొచ్చి ఇచ్చేశారు



అమరావతి :నవ్యాంధ్ర రాజధాని అమరావతి రెండో విడత భూ సేకరణ కొనసాగుతోంది. రైతులు ఈ మేరకు భూముల్ని అందజేస్తున్నారు. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న ఒకరు ఏకంగా 20 ఎకరాల భూమిని రాజధానికి ఇచ్చేశారు. ఈ మేరకు పత్రాలు అధికారులకు అందజేశారు.. ఎంతో ఆనందంతోనే భూముల్ని అమరావతికి ఇస్తున్నామని హైదరాబాద్‌కు చెందని ఉమామహేశ్వరరావు అంటున్నారు. అమరావతి కచ్చితంగా విశ్వనగరంగా అభివృద్ధి చెందుతుందన్నారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి భారీగా భూమిని అందజేశారు. ఆయన రాజధాని రెండోవిడత భూ సమీకరణలో భాగంగా ఈ భూముల్ని ఇచ్చేశారు. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న వెలినేని ఉమామహేశ్వరరావుకు ఎంద్రాయిలో 20.60 ఎకరాల భూమి ఉంది. ఈ మేరకు ఆ భూముమల పత్రాలను సీఆర్డీఏ డిప్యూటీ కలెక్టర్ లలితను కలిసి అందజేశారు. తాను అమరావతి భూసేకరణకు ఆనందంగా భూములు ఇస్తున్నానని వెలినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు దేద, విదేశాల్లో గుర్తింపు ఉందని.. కచ్చితంగా అమరావతి విశ్వనగరంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇదిలా ఉంటే శుక్రవారం ఒక్కరోజు అమరావతి భూసేకరణలో భాగంగా.. మొత్తంగా రైతులు 31.26 ఎకరాలను ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. ఒకే వ్యక్తి ఏకంగా 20 ఎకరాల భూమిని ఆసక్తికరంగా మారింది.మరోవైపు అమరావతిలో అభివృద్ధి పనులు శరవేగంగా సగుతున్నాయి. హైకోర్టుకు సంబంధించి నిర్మాణ పనులు వేగవంతం చేశారు. శుక్రవారం మంత్రి నారాయణ ఏకధాటిగా 15వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ ఫౌండేషన్ (రాఫ్ట్) పనుల్ని ప్రారంభించారు. హైకోర్టు భవనాల నిర్మాణం కోసం ఏకంగా 65వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్‌ను వినియోగిస్తున్నారు. హైకోర్టు భవనాన్ని బేస్‌మెంట్ం‌గ్రౌండ్ం8 అంతస్తులుగా 50.4 మీటర్ల ఎత్తులో నిర్మిస్తున్నారు. 2027 నాటికి హైకోర్టు పనులు పూర్తి చేస్తామంటున్నారు మంత్రి నారాయణ. అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. అమరావతిలో అధికారులు, ఉద్యోగుల కోసం 4వేలకు పైగా ఇళ్లు నిర్మిస్తున్నామని.. ఈ ఏడాది మార్చి నెలాఖరుకు 3,500 నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు మంత్రి. మరోవైపు అమరావతిలోని సచివాలయం ఐకానిక్ భవనాలు నిర్మాణం చేయనున్నారు. ఈ క్రమంలో ఏపీ నుంచి అధికారుల బృందం.. ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాల రాజధానులు నయా రాయ్‌పూర్, హైదరాబాద్‌లు వెళ్లనుంది. అక్కడ రాష్ట్ర సచివాలయాల పరిశీలించనున్నారు. ఈ మేరకు అమరావతికి సంబంధించి ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ అమరావతిలో సమావేశమై కీలక నిర్ణయం తీసుకున్నారు. అమరావతిలో కట్టబోయే సచివాలయానికి సంబంధించి ప్రస్తుత అవసరాలపై అధ్యయనం చేయనున్నారు. ఈ కేబినెట్ సబ్‌కమిటీ కమిటీ సోమవారం కూడా మరోసారి సమావేశంకానుంది

## బంగాళాఖాతంలో అల్పపీడనం.. ఏపీలోని ఈ జిల్లాల్లో రెండు రోజుల పాటూ వానలు



అమరావతి :నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలహీనపడింది. కానీ దీనిపై ఆవరించిన ఉపరితల ఆవర్తనం మాత్రం కొసాగుతోంది. ఈ ఆవర్తనం అల్పపీడనంగా మారుతుందని అంచనా వేస్తున్నారు. ఈ ప్రభావంతో శని, ఆదివారాల్లో వర్షాలు పడనున్నాయి.' కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురుస్తాయి' అని వాతావరణశాఖ తెలిపింది.ఏపీలో వర్షాలు కురుస్తాయంటోంది వాతావరణశాఖ. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రస్తుతం స్థిరంగా కొనసాగుతోంది. అయితే ఈ ఆవర్తనం ప్రభావంతో ఇవాళ అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. ఈ అల్పపీడనం పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతుందని అంచనా వేస్తున్నారు. ఈ ప్రభావంతో ఏపీలో వచ్చే మూడు రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయంటున్నారు. ఇవాళ, రేపు (ఆదివారం) తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప జిల్లాల్లో వానలు కురుస్తాయంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలకు అవకాశం ఉందంటున్నారు. అయితే మిగిలిన జిల్లాల్లో తేలికపాటి జల్లులు పడొచ్చంటున్నారు.'హిందూ మహాసముద్రం, దానికి ఆనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంపై విస్తరించి ఉన్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాబోయే 48 గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఆ తర్వాత పశ్చిమ-వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఇవాళ, రేపు కడప, అన్నమయ్య,చిత్తూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి-మోస్తరు వర్షాలు, మిగతాజిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రజలు చెట్ల క్రింద ఉండరాదని,అప్రమత్తంగా ఉండాలి' ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.మరోవైపు రాష్ట్రంలో ఎండ తీవ్రత కూడా పెరుగుతోంది.. గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు ఎక్కువ నమోదవుతున్నాయి. కర్నూలులో ఏకంగా 36.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఫిబ్రవరి నెలలోనే పరిస్థితి ఇలా ఉందంటే.. రాబోయే మూడు నెలలు పరిస్థితులు ఎలా ఉంటాయోనని జనాలు భయపడుతున్నారు. ఇప్పుడే 36 డిగ్రీల వరకు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. సాధారణంగా ప్రతి ఏటా మార్చి నెలలో ఎండల తీవ్రత పెరుగుతుంది. ఏప్రిల్, మే నెలల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. కానీ ఈసారి మాత్రం ఒక నెల ముందుగానే ఎండల తీవ్రత సురిగింది. మరి చూడాలి ఈ ఏడాది ఎండల తీవ్రత ఎలా ఉంటుందో.

## ఏపీలో ఓ యువకుడికి బర్డ్ ఫ్లూ.. ఓహో అసలు సంగతి అదన్నమాట!




అమరావతి :ఏపీలో బర్డ్ ఫ్లూ టెన్షన్ వెంటాడుతోంది. అయితే ఓ యువకుడికి బర్డ్ ఫ్లూ సోకిందని ప్రచారం జరుగుతోంది. అయితే చిత్తూరు, అన్నమయ్య ఇతర జిల్లాల్లో మనుషులు ఎవరికీ బర్డ్ ఫ్లూ సోకలేదని రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ క్లారిటీ ఇచ్చారు. ఎవరీకి ఎలాంటి ఆందోళన అవసరం లేదన్నారు.. తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.ఏపీలో ఎక్కడా మనుషులకు బర్డ్ ఫ్లూ సోకలేదన్నారు వైద్యారోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వీరపాండియన్. చిత్తూరు, అన్నమయ్య జిల్లాలతోపాటు ఎక్కడా కేసులు గుర్తించలేదని.. ఎవరికీ ఆందోళన అవసరంలేదు అన్నారు. చిత్తూరు జిల్లాకు చెందిన యువకుడికి బర్డ్ ఫ్లై సోకిందనే ప్రచారంలో నిజం లేదన్నారు. ఒకరికి అనుమానిత లక్షణాలు ఉన్నాయని గుర్తించి.. అతడి శాంపిల్స్ టెస్ట్ చేస్తే నెగిటివ్ వచ్చిందన్నారు. అలాగే ముందస్తు జాగ్రత్తగా 54మంది నమూనాలను సేకరించామన్నారు. వీటిని తిరుపతిలోని స్విమ్స్ వైరాలజీ ల్యాబ్‌లో పంపించి పరీక్షలు చేశామన్నారు.. కానీ నెగిటివ్ వచ్చిందన్నారు.చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో కోళ్లకు బర్డ్ ఫ్లూ వచ్చిందని.. మనుషులకు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. అక్కడ కోళ్ల ఫారాలలో పనిచేసే వారికి మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేశామన్నారు. ముందస్తు జాగ్రత్తగా ఆస్పత్రుల్లో పడకలు కూడా ఏర్పాటు చేశామన్నారు. చికెన్, గుడ్లను బాగా ఉడికించి తినాలని సూచిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితుల్ని ఎక్కడికక్కడే సమీక్షలు చేస్తున్నారన్నారు వీరపాండియన్. అన్ని జిల్లాల్లో కలెక్టర్ల నుంచి కింది స్థాయి ఉద్యోగుల వరకు సమన్వయంతో ముందుకు సాగుతుతమన్నారు. కేంద్రం నుంచి ఓ బృందం వచ్చి జిల్లాల్లో పర్యటిస్తోందన్నారు.కొద్దిరోజులుగా అన్నమయ్య జిల్లాలోని గ్రామాల్లో పెద్ద సంఖ్యలో నాటుకోళ్లు చనిపోయాయి. వెంటనే అధికారులు అలర్ట్ అప్రమత్తం అయ్యారు.. ఆ కోళ్ల నమూనాలను భోపాల్ ఎన్ఐహెచ్ఎస్ఏడీ ల్యాబ్‌కు పంపించి బర్డ్ ఫ్లూ ఉన్నట్లు తేల్చారు. బర్డ్ ఫ్లూ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అలాగే మదనపల్లెలో కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశారు. ఎవరికైనా సందేహాలు ఉంటే.. 70139-14401, 93982-62752 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. చికెన్, గుడ్లను 100 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలో ఉడికించి తినాలన్నారు. సగం వండిన మాంసం, గుడ్లు తినొద్దని సూచిస్తున్నారు అధికారులు. గతేడాది కూడా ఇలాగే బర్డ్ ఫ్లూ వచ్చింది.. లక్షలాదిగా కోళ్లు చనిపోయాయి. మళ్లీ ఇప్పుడు బర్డ్ ఫ్లూ బయటపడటం కలకలం రేపుతోంది. మొత్తానికి ఏపీ ప్రభుత్వ పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తోంది.

# Jaahnavi Kandula's Mother's Noble Gesture With 260 Cr Compensation



The horrifying killing of Jahnavi Kandula is one of the most infamous incident involving the Telugu community in the United States. In this context, the city of Seattle had settled this dispute by allocating a significant compensation of $29 million which converts to ?260 crore.And now the latest developments are suggesting that Jahnavi's mother is doing something extremely noble and appreciable with this financial compensation. Jaahnavi Kandula's mother is reportedly planning a major donation from the Rs 260 crore compensation the family received after Jaahnavi's tragic death in the United States. The settlement, worth about 29 million dollars, was paid by the city of Seattle to resolve a wrongful death case. Jaahnavi, a 23 year old student from Andhra Pradesh, was studying at Northeastern University. She died in January 2023 after being hit by a Seattle police vehicle. The incident led to legal action by her family, and after a long battle, authorities agreed to the financial settlement.According to reports, her mother Vijayalakshmi is not focused on the money itself. Instead, she is considering donating a significant portion of the amount in memory of her daughter.One proposal is to contribute funds to Northeastern University as a gesture of gratitude for the support extended to Jaahnavi and the family during the difficult period.There are also discussions about starting a memorial foundation in Jaahnavi's name. The foundation may work towards student safety, support for Indian students studying abroad, and assistance to single parent families.The family has described the compensation as secondary to their grief, saying no amount of money can replace their daughter.

## 80 Crore Jobs Lost Due To AI?




The evolution of the artificial intelligence prospect has started to absolutely shake up the global employment prospect and it has reached a point where a shocking 80 crore jobs were reportedly lost due to AI.Concerns over Artificial Intelligence are rising as new reports warn about massive job losses in the coming years.According to estimates, global consulting firm McKinsey & Company has suggested that up to 800 million jobs worldwide could be displaced due to automation and AI within the next five years. Meanwhile, investment bank Goldman Sachs earlier estimated that around 300 million jobs globally could be affected by generative AI technologies.Experts say sectors that involve routine, repetitive, and entry level tasks are most vulnerable. Administrative roles, data processing, customer service, and certain manufacturing jobs could see major disruption as companies increasingly adopt automation tools and AI driven systems.Some projections even claim that up to 90 percent of jobs may experience some level of impact, though that does not necessarily mean complete job loss.However, analysts also stress that AI will not only eliminate jobs but transform them. While some roles may disappear, new opportunities are expected to emerge in technology, data science, AI management, and digital services. Historically, technological revolutions have replaced certain jobs but also created new industries.In summary, while predictions of 800 million job losses sound alarming, experts believe the real impact will likely be a mix of disruption, transformation, and new job creation rather than total elimination.

## Is Trump The Worst President In History? What Did Poll Say?



United States, president, Donald Trump is one of the most controversial and divisive politicians in the world. He has completed a year in the oval Office and let us have a look at the kind of reactions that he could generate from the masses.A poll that was held by Yahoo and was released this week shows a striking number of Americans rating President Donald Trump unfavorably, with 40 % calling him the worst president in U.S. history and another 12 % saying he is worse than average compared to all presidents.Only 12 % ranked him the best while the rest placed him somewhere in the middle. The poll also found Trump's overall approval at about 38 %, one of the lowest figures since he returned to office, and disapproval at 58 %, giving him a large negative gap. Among independent voters, more than half see Travis as performing worse than former President Joe Biden.Meanwhile, an Economist poll released at almost the same time reveals that a large share of U.S. adults now describe Trump as dangerous, corrupt, cruel, and racist. Around half of those surveyed used these labels, reflecting deep concern about his leadership style and personal conduct.Other recent polls show Trump's immigration policy approval hitting new lows, with only about 38 % supporting his approach, a drop from earlier figures in 2025. Disapproval there has grown amid heated deportation efforts and public backlash. Internationally, a POLITICO poll in Canada found that nearly half of Canadians now see the U.S. under Trump as a greater global threat than Russia, underscoring growing concerns about U.S. foreign policy and leadership.Overall, the recent polls highlight a notable shift in U.S. public opinion, with many Americans expressing serious doubts about Trump's presidency and how history will judge his time in office.


## Meet The Indian Lawyer Who Argued Against Trump Tariffs!



United States president, Donald Trump had been taking several significant decisions with regard to the imposition of global tariffs. He has made it a habit to trigger countries by imposing tariffs against them if he does not get his way.But this Trump rampage witnessed a significant blow at the United States Supreme Court as his tariff war got invalidated by the highest authority. Now let us have a look at the Indian lawyer who is behind this argument at the Supreme Court.An Indian American lawyer has taken center stage in the legal battle against former US President Donald Trump over his sweeping tariff policy. The lawyer, Neal Katyal, argued before the Supreme Court of the United States that the tariff order exceeded presidential authority.Katyal represented small businesses that claimed the tariffs imposed heavy financial burdens and were introduced without proper congressional approval.He contended that under the US Constitution, the power to impose taxes and duties rests primarily with Congress, not the President acting alone under emergency powers. According to his argument, expanding executive authority in this area would upset the constitutional balance between the branches of government.The Supreme Court ultimately ruled against the tariff order in a significant decision. The judgment was seen as a major setback for Trump's trade strategy and a reaffirmation of constitutional limits on executive power.Legal experts described the ruling as a strong reminder that emergency powers cannot be stretched beyond what the law clearly permits.Neal Katyal, a former Acting Solicitor General, is widely respected for his experience in constitutional law and for arguing dozens of cases before the Supreme Court. His role in this high profile case has drawn attention from both the Indian American community and political observers across the United States.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ROYAL JOURNALISM







# బాబర్ ఆజమ్‌కు డిమోషన్..?



టీ20 వరల్డ్ కప్ లీగ్స్ లో భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో ఘోర పరాజయం తర్వాత, పాకిస్తాన్ బౌన్స్ బ్యాక్ అయింది. తన తర్వాతి మ్యాచ్‌లో నమీబియాపై ఘన విజయాన్ని సాధించింది. దీనికోసం జట్టులో కొన్ని కీలక మార్పులు చేయాల్సొచ్చింది. స్టార్ పేసర్ షహీన్ షా అఫ్రిదిని తుది జట్టు నుండి తప్పించింది. బాబర్ ఆజమ్ కూడా బ్యాటింగ్ ఆర్డర్‌లో డిమోట్ అయ్యాడు. ఈ మార్పులు భారత్ చేతిలో ఓటమి నేపథ్యంలో చోటు చేసుకోలేదని జట్టు హెడ్ కోచ్ మైక్ హెస్సన్ స్పష్టం చేశారు. వీటిని వ్యూహాత్మకమైనవిగా అభివర్ణించారు. తుదిజట్టులో ఉన్నప్పటికీ నమీబియాపై జరిగిన మ్యాచ్ లో బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు బాబర్ ఆజమ్ కు. అతని స్థానంలో షాదాబ్ ఖాన్ బ్యాటింగ్ కు వచ్చాడు. అతను నిరాశపరచలేదు. 22 బంతుల్లో మూడు భారీ సిక్సర్లు, ఒక ఫోర్ తో 36 పరుగులో అజేయంగా నిలిచాడు. అతని స్ట్రైక్ రేట్ 163.63. అదే ఇప్పుడు బాబర్ ఆజమ్ బ్యాటింగ్ ఆర్డర్ కు ఎర్త్ పెట్టినట్టయింది. సూపర్ 8లో భాగంగా నేడు న్యూజిలాండ్ తో జరిగే మ్యాచ్ లో కూడా ఇదే బ్యాటింగ్ ఆర్డర్ కొనసాగే అవకాశాలు లేకపోలేదు. రెగ్యులర్ గా బ్యాటింగ్ కు దిగే మూడో స్థానాన్ని కోల్పోవడానికే అవకాశాలు ఉన్నాయి. పవర్‌ప్లేలో బాబర్ ఆజమ్ స్ట్రైక్‌రేట్ అంచనాలకు తగినట్లు లేదని హెస్సాన్ వెల్లడించారు. టీ20 వరల్డ్ కప్ పవర్‌ప్లేలో స్ట్రైక్‌రేట్ 100 కంటే తక్కువగా ఉందని బాబర్‌కు బాగా తెలుసునని వ్యాఖ్యానించాడు. జట్టు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు అతని అనుభవం అక్కరకొస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పాడు. ఒకసారి అతను క్రీజ్ లో కుదురుకున్నాక తన స్ట్రైక్‌రేట్‌ను పెంచుకోగలడని, ఆసియా కప్ తర్వాత బాబర్‌ను తిరిగి జట్టులోకి తీసుకువచ్చామని గుర్తు చేశాడు. మిడిల్ ఓవర్లలో బ్యాటింగ్ నైపుణ్యం, వికెట్లు పడకుండా ఆడటం అవసరమని, ఆ పాత్రను బాబర్ ఆజమ్ సమర్థవంతంగా నిర్వహించగలడని మైక్ హెస్సాన్ పేర్కొన్నాడు. జట్టు స్కోరింగ్ వేగాన్ని పెంచాల్సిన అవసరం వచ్చినప్పుడు- ప్రత్యేకించి 12వ ఓవర్ తర్వాత బాబర్ బ్యాటింగ్ రావడానికి సరైన ఆటగాడు కాదని హెస్సాన్ వివరించారు. అందుకే నమీబియాపై జరిగిన మ్యాచ్ లో బ్యాటింగ్ ఆర్డర్ లో మార్పులు చేశామని, అది సత్ఫలితాలను ఇచ్చిందని చెప్పారు.

# బుడ్డోడి దెబ్బకు వాటర్ పైప్ పగిలిందిపో!



క్రికెట్ ప్రపంచంలో ప్రస్తుతం ఎక్కడ చూసినా ఒకే పేరు మార్మోగిపోతోంది.. అది మరెవరో కాదు భారత యువ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ. భారత అండర్-19 జట్టులో తనదైన ముద్ర వేసిన ఈ కుర్రాడు.. క్రీజులోకి వచ్చాడంటే చాలు బౌలర్లకు చుక్కలు చూపించడం ఖాయం. పవర్ హిట్టింగ్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారిన వైభవ్ సూర్యవంశీ.. ప్రస్తుతం ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు తరపున ప్రాక్టీస్ సెషన్లలో బిజీగా ఉన్నాడు. అయితే తాజాగా జరిగిన ఒక ప్రాక్టీస్ సెషన్‌లో వైభవ్ కొట్టిన ఒక షాట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రాజస్థాన్ రాయల్స్ నెట్స్ ప్రాక్టీస్‌లో భాగంగా వైభవ్ సూర్యవంశీ ఒక బంతిని ఎంత బలంగా బాదాడంటే.. ఆ బంతి వాయువేగంతో వెళ్లి నేరుగా అక్కడ ఉన్న వాటర్ పైపును ఢీకొట్టింది. ఆ దెబ్బకు పైప్ కాస్తా పగిలిపోయింది. ఈ వీడియోను రాజస్థాన్ రాయల్స్ తన అధికారిక 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో షేర్ చేస్తూ.. "సూర్యవంశీ మాత్రమే ఇలా చేయగలడు" అని స్మైలీ ఎమోజీని జత చేసింది. ఈ టీనేజర్ హిట్టింగ్ పవర్ చూసి నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. నెట్స్‌లోనే ఇలా ఉంటే, ఇక మ్యాచ్‌ల్లో బంతి స్టేడియం అవతల పడటం ఖాయమని కామెంట్స్ చేస్తున్నారు. వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్‌లో అడుగుపెట్టినప్పటి నుంచే రికార్డుల వేట మొదలుపెట్టాడు. కేవలం 14 ఏళ్ల ప్రాయంలోనే ఐపీఎల్‌లోకి ఎంట్రీ ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచిన ఈ బీహార్ కుర్రాడు.. తన మూడో మ్యాచ్‌లోనే విశ్వరూపం చూపించాడు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 38 బంతుల్లోనే 101 పరుగులు చేసి విధ్వంసం సృష్టించాడు. ఇందులో 7 ఫోర్లు, ఏకంగా 11 సిక్సర్లు ఉండటం విశేషం. కేవలం 35 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి, టీ20 ఫార్మాట్‌లో సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడిగా, ఐపీఎల్‌లో రెండో ఫాస్టెస్ట్ సెంచరీ వీరుడిగా రికార్డులకెక్కాడు. కేవలం ఐపీఎల్‌లోనే కాదు.. ఇటీవల జరిగిన అండర్-19 వరల్డ్ కప్‌లోనూ వైభవ్ సూర్యవంశీ అద్భుత ప్రదర్శన చేశాడు. హరారేలో ఇంగ్లండ్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో 175 పరుగుల భారీ ఇన్నింగ్స్‌తో భారత్ 100 పరుగుల తేడాతో విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ టోర్నీలో సెంచరీ చేసిన యంగెస్ట్ క్రికెటర్‌గా నిలవడమే కాకుండా, వరల్డ్ కప్ ఫైనల్ చరిత్రలో 55 బంతుల్లోనే సెంచరీ మార్కును అందుకుని రెండో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన ఆటగాడిగా ఘనత సాధించాడు.

# వరు ఫస్ట్ అటెమ్ట్‌తో సక్సెస్ కొట్టేలా ఉందే!





వరలక్ష్మీ శరత్ కుమార్.. హీరోయిన్‌గా నాలుగు భాషల్లో నటించి ఆ తరువాత సెకండ్ ఇన్నింగ్స్‌లో పవర్ ఫుల్ క్యారెక్టర్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. తెలుగులో మాస్ మహారాజా రవితేజ హీరోగా గోపీచంద్ మలినేని రూపొందించిన -క్రాక్- మూవీలో జయమ్మగా తనదైన మార్కు నటనతో ఆకట్టుకుని సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించింది. తొలి సినిమాతో మంచి క్రేజ్‌ని సొంతం చేసుకోవడమే కాకుండా ప్రముఖుల ప్రశంసల్ని సైతం సొంతం చేసుకుంది. కోలీవుడ్ ఒకప్పటి స్టార్ శరత్ కుమార్ ముద్దు కూతురిగా అరంగేట్రం చేసినా తనకంటూ ప్రత్యేకతని చాటకుంది. ఇప్పుడు డైరెక్టర్‌గా, నిర్మాతగా టాలీవుడ్ ఇండస్ట్రీలో సరికొత్త జర్నీకి శ్రీకారం చుట్టింది. వరలక్ష్మీ శరత్ కుమార్ నటిస్తూ స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్న లేటెస్ట్ మూవీ -సరస్వతి-. ప్రియమణి, కన్నడ నటుడు కిషోర్, ప్రకాష్ రాజ్, మురళీశర్మ, రావు రమేష్, శ్రీకాంత్ అయ్యంగార్, సప్తగిరి తదితరులు నటిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. త్వరలోనే తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ఫిబ్రవరి 21 శనివారం ఈ మూవీ ట్రైలర్‌ని రిలీజ్ చేశారు. -సరస్వతి- అనే పాప మిస్సింగ్ నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్‌గా దీన్ని తెరకెక్కించినట్టుగా తెలుస్తోంది. -సరస్వతి- అనే అమ్మాయి స్కూల్‌కి వెళ్లి కనిపించకుండా పోతుంది. తన కోసం తల్లి వెతకడం మొదలు పెడుతుంది. -నా కూతుర్ని పొద్దున స్కూల్లో నేనే డ్రాప్ చేశాను. ఇప్పుడేమో తనని పికప్ చేసుకోవడానికి వస్తే నా కూతురే ఇక్కడ లేదని చెబుతున్నారు- అంటూ వరలక్ష్మి చెప్పే డైలాగ్‌తో ట్రైలర్ మొదలైంది. ఇదే తరహాలో ప్రియమణి తన పాప కోసం ఆరాతీయడం, తను కూడా మిస్సవ్వడం చూపించారు. వీరిద్దరూ తమ తమ పాపల కోసం వెతకడం, పోలీస్టేషన్‌ల చుట్టూ తిరగడం మొదలు పెడతారు. అసలు ఈ పాప ఎవరో తమకు తెలియదని స్కూల్ పిల్లలు చెప్పడంతో టెన్షన్ మొదలవుతుంది. ఇంతకీ సరస్వతి ఎవరు? ఎందుకు స్కూల్ నుంచి మిస్సయింది? ఆ మిస్సింగ్ వెనక ఎవరున్నారు? వంటి ఆసక్తికరమైన అంశాల నేపథ్యంలో ఈ సినిమా సాగుతున్నట్టుగా తెలుస్తోంది. -అపాయింట్ మెంట్ లేకుండా నేను ఎవరినీ కలవనని తెలియదా- అంటూ పేరు మోసిన లాయర్‌గా ప్రకాష్ రాజు, అతన్ని డిఫైన్ చేసే లాయర్‌గా శ్రీకాంత్ అయ్యంగార్ కనిపిస్తున్నారు. ఓ పాప నేపథ్యంలో సాగే కోర్ట్ రూమ్ డ్రామాగా దీన్ని వరలక్ష్మీ శరత్ కుమార్ ఆద్యంతం ఆసక్తికరంగా తెరకెక్కించింది. ట్రైలర్ చివర్లో -ప్రతీ అమ్మాయి ఒక సరస్వతిలా ఉండదు. అవసరమైతే కాళిలా కూడా మారుతుంది- అని శరలక్ష్మీ చెప్పిన డైలాగ్ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఓ బలమైన కథతో అంతకు మించిన బలమైన సందేశాన్ని ఈ సినిమాతో అందిస్తున్నట్టుగా స్పష్టమవుతోంది. ట్రైలర్‌లో చూపించిన విజువల్స్, ఓ కూతురి కోసం అమ్మ పడే తపన, చట్టాలు ఏమీ చేయలేకపోవడంతో స్వయంగా తానే రంగంలోకి దిగిన తీరు ఆడియన్స్‌లో ఆసక్తిని రేకెత్తిస్తూ సినిమాపై అంచనాల్ని పెంచేస్తోంది. చూస్తుంటే వరు ఫస్ట్ అటెమ్ట్‌తో డైరెక్టర్‌గా సక్సెస్ కొట్టేలా కనిపిస్తోంది.

# బిగ్ బ్లాస్ట్.. ఒకే ఫ్రేమ్‌లో కమల్ హాసన్ రజనీకాంత్!




ఇండియన్ సినిమా హిస్టరీలో ఒక బిగ్ సర్ప్రైజ్ వచ్చేసింది. దశాబ్దాలుగా అభిమానులు కంటున్న ఒక అద్భుతమైన కల ఇప్పుడు నిజం కాబోతోంది. సౌత్ ఇండియన్ ఇండస్ట్రీకి చెందిన ఇద్దరు లెజెండరీ సూపర్ స్టార్లు ఒకే సినిమాలో కనిపిస్తే ఎలా ఉంటుందో ఊహించుకోవడమే కష్టం. ఇప్పుడు అదే మేజిక్ జరగబోతోంది. దానికి సంబంధించిన ఒక అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వీడియో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. దాదాపు 47 ఏళ్ల తర్వాత లోకనాయకన్ కమల్ హాసన్, సూపర్ స్టార్ రజనీకాంత్ మళ్ళీ కలిసి నటిస్తున్నారు. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో వస్తున్న ఈ మెగా ప్రాజెక్టుకు ప్రస్తుతం చఖఎఇ=ఖ అని వర్కింగ్ టైటిల్ ఫిక్స్ చేశారు. రెడ్ జైంట్ మూవీస్ బ్యానర్ పై నిర్మిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన అనౌన్స్‌మెంట్ వీడియో చూస్తుంటేనే పూనకాలు వచ్చేస్తున్నాయి. ఒక గ్యారేజ్ బ్యాక్‌డ్రాప్‌లో కమల్ హాసన్, రజనీకాంత్ నడుచుకుంటూ వస్తుంటే వచ్చే ఎలివేషన్ సీన్స్ అద్భుతంగా ఉన్నాయి. ముఖ్యంగా రజనీకాంత్ తనదైన స్టైల్లో సన్ గ్లాసెస్ పెట్టుకోవడం, కమల్ హాసన్ చాలా సీరియస్ గా చూస్తూ నడవడం చూస్తుంటేనే ఈ సినిమా ఏ రేంజ్ లో ఉండబోతోందో అర్థమవుతోంది. ఇద్దరూ బ్లాక్ అండ్ బ్రౌన్ కలర్ సూట్లలో చాలా స్టైలిష్ గా మెరిసిపోయారు. వీడియోలో నెల్సన్ కూడా ఒక వెరైటీ ఎలిమెంట్ తో సర్ప్రైజ్ ఇచ్చారు. ఒక కారులో వెళ్తున్న కమల్, రజనీలు అనిరుద్ నెల్సన్ ని చూస్తూ "ఎవరు హీరో?" అని అడగడం ఆకట్టుకుంది. దీనికి రజనీకాంత్ తనదైన మార్క్ నవ్వుతో రియాక్ట్ అవ్వడం అభిమానులకు ఫుల్ కిక్ ఇచ్చింది. ఈ సినిమాకు అనిరుధ్ మ్యూజిక్ అందిస్తుండటం మరో మేజర్ హైలైట్. ఇప్పటికే తన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ తో అనిరుధ్ ఈ అనౌన్స్‌మెంట్ వీడియోను మరో లెవల్ కి తీసుకెళ్లారు. ఈ కాంబినేషన్ సెట్ చేయడం అంటే మామూలు విషయం కాదు. నెల్సన్ ఈ స్క్రిప్ట్ ని చాలా పక్కాగా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇద్దరు లెజెండ్స్ మధ్య ఫ్యాన్ వార్స్ కి తావు లేకుండా ఇద్దరికీ సమానమైన ప్రాధాన్యత ఉండేలా కథను రూపొందించారట. లేటెస్ట్ టెక్నాలజీతో, హాలీవుడ్ మేకింగ్ స్టైల్ తో ఈ సినిమా ఉండబోతోందని వీడియో చూస్తే అర్థమవుతోంది. నేటి తరం ఆడియన్స్ కి కూడా నచ్చేలా ఈ ప్రాజెక్టును ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ వీడియో యూట్యూబ్ లో ట్రెండింగ్ లో ఉంది. చాలా ఏళ్ల గ్యాప్ తర్వాత ఈ ఇద్దరు దిగ్గజాలు ఒకే స్క్రీన్ పై కనిపిస్తుండటంతో సినిమా అంచనాలు హై రేంజ్ లో ఉంటాయి. షూటింగ్ త్వరలోనే ప్రారంభం కాబోతోంది. ఈ సినిమా ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాలి. ఒకేసారి ఇద్దరు సూపర్ స్టార్లను చూడాలనుకునే ఫ్యాన్స్ కి ఇది కచ్చితంగా ఐ ఫీస్ట్ అని చెప్పాలి.

# ముంబైకి విమానంలో చెన్నై బిరియానీ రప్పించిన స్టార్ హీరో



ఆరోజు ముంబైలో షూటింగ్ జరుగుతోంది. ఏదో సీరియస్ సీన్ తెరకెక్కిస్తున్నారు. అసలే పురాణేతిహాస కథను ఎంచుకుని ప్రయోగాత్మకంగా భారీ సినిమాని చిత్రీకరిస్తుంటే సెట్లో అంతా గంభీరంగా ఉంది. అయితే లంచ్ టైమ్ లోనే అది ఎవరూ ఊహించని ట్విస్ట్. హీరోగారు డైరెక్టర్ మధ్య సంభాషణల్లో ఒక వింత పరిణామం చోటు చేసుకుంది. దర్శకుడు ఇవాళ ఫుడ్ ఏంటి.. ఎక్కడ నుంచి తెస్తున్నారు? అని ప్రశ్నించాడు. అప్పుడు ఆ హీరో చెన్నై ఫుడ్ తెప్పిస్తాను.. జస్ట్ వెయిట్... అంటూ అక్కడ ఉన్న ఫుడ్ ని ముట్టుకోకుండా ఆపేసాడు. కట్ చేస్తే, ఇంతకీ రాదు అంతకీ రాదు.. ఆకలితో ఆ దర్శకుడు సహా ఇతర టీమ్ వెయిట్ చేస్తున్నారు. ఆ హీరో మాత్రం వెయిట్ వెయిట్.. చెన్నై ఫుడ్ వచ్చేస్తోంది! అని ఆపి ఉంచారు. చెన్నయ్ ఫుడ్ సరే.. ఇంతసేపు దేనికి? అని ప్రశ్నిస్తే, అప్పుడు చెప్పాడట. చెన్నయ్ నుంచి ఫ్లైట్ లో వేడి వేడిగా వస్తోంది... వెయిట్ చేస్తే వడ్డించేస్తాను అని కూల్ గా చెప్పాడట. ఆ మాట విని షాక్ తిన్న ఆ డైరెక్టర్ ఇలాంటోడిని ఎక్కడా చూడలేదయ్యా బాబూ! అంటూ కంగారు పడ్డాడట. ఏదో చెన్నై ఫుడ్ అంటే.. ముంబైలోనే అదొక రెస్టారెంట్ నుంచి వస్తోంది అనుకున్నాడట. కానీ ముంబైకి ఏకంగా విమానంలో వేడి వేడిగా మసాలా వాసనలతో చెన్నై నుంచి వచ్చింది ఈ స్పెషల్ అని చెప్పాడు ఆ హీరో. అయితే ఈ వ్యవహారంలో హీరో ఎవరు? దర్శకుడు ఎవరు? అంటే.. -ఆదిపురుష్- చిత్రీకరణ సమయంలో ప్రభాస్ కి దర్శకుడు ఓంరౌత్ కి మధ్య సంభాషణ ఇది. ఓం రౌత్ కోసం డార్లింగ్ ప్రభాస్ ఏకంగా చెన్నయ్ నుంచి బిరియానా, పాయా వంటివి వేడి వేడిగా విమానంలో తెప్పించి వడ్డించాడు. పాయా, బిరియానీ చెన్నయ్ లో ఆ చోట చాలా స్పెషల్ గా ఉంటాయని, హైదరాబాద్ బిరియానీకి ఫేమస్ అయినా కానీ చెన్నయ్ లోని ఆ బిరియానీ కాస్త టమోటా ఫ్లేవర్ తో ఎంతో టేస్టీగా ఉంటుందని డార్లింగ్ ప్రభాస్ అన్నాడు. చట్నీలు ఈసారి ఎక్కడి నుంచి వస్తాయి? అంటే.. అంటే ఏదో ఒక స్టేట్ నుంచి వస్తూ ఉంటాయని కూడా ప్రభాస్ ఓ సందర్భంలో అన్నారట. ప్రభాస్ చెప్పిన ఈ విషయాలు వింటుంటే నిజంగా ఆశ్చర్యం కలగక మానదు. డార్లింగ్ మంచి భోజన ప్రియుడు. తనతో పాటే సెట్లో ఉన్న అందరికీ అద్భుతమైన రుచికరమైన భోజనాన్ని కడుపుబ్బా వడ్డించడం అతడి అలవాటు. ఇండస్ట్రీలో చాలా మంది కథానాయికలు ప్రభాస్ వడ్డించిన భోజనం తిని అతడిని పొగిడేయకుండా ఉండలేకపోయారు. అతడి హాస్పిటాలిటీ అతడి మంచి మనసును కొనియాడని కథానాయికలు, కోస్టార్స్ లేరు. ప్రభాస్ ప్రస్తుతం స్పిరిట్ సెట్లో సందీప్ రెడ్డి వంగా, ఇతర టీమ్ కి అలాంటి ట్రీట్ నే కంటిన్యూ చేస్తున్నాడన్నమాట.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM